5761

ప్రబుద్ధాంధ్ర



౭ ౧౫ మార్చి ౧౯-౩౬ ౩

వార్షిక సంచికతో చందా ౧-౮-౦

సంపాదకుడు

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

సంవత్సరాది విడుదల. చిరకాలమునుండి వేచియున్న చిత్రరాజము

లక్ష్మీ ఫిలింసువారి

ద్రౌపది

20-3-1936 శ్రీ మారుతీ సినిమా, బెజవాడ.

24-3-1936 (సంవత్సరాది) నెల్లూరు, ఏలూరు, గుంటూరు, సికందరాబాద్.

మార్చి మాసాంతములోగా బెంగుళూరు, మద్రాస్, మొదలగు పట్టణములయందును ప్రదర్శింపబడనున్నది.

ఖండ ఖండాంతరములయందు భారతీయ నాట్యాభినయనృత్యములు చాటిన శ్రీ రాగిణీదేవి, గోపీనాథుల భరత నాట్యము నయనానందకరముగ తిలకింపుడు.

రాజసూయ యాగము సందడి నాగస్వరకచ్చేరీలు, నాట్యములు, మనసు మరపించు మయసభాదృశ్యములు, కర్ణ రసాయనములగు గానములు, హృదయ రంజకములగు అభినయములు గాంచి ధన్యులుగండు.

ఆంధ్రదేశమునందు ఆబాలగోపాలమునకు కానుక యగు సుప్రసిద్ధ నటనటీ వర్గమంతయు పాల్గొనుచున్న ప్రథమ చిత్రము.

శ్రీయుత టి. రాఘవాచార్యులు, మాధవపెద్ది, వైతాగోపాలం, డాక్టరు శివరామకృష్ణరావు, పారుపల్లి, బందా కనకలింగేశ్వరరావు, వి.వి. సుబ్బారావు, దాస్, చౌదరి, మిస్. సురభి కమలాబాయి, మిస్, లీలాబాయి, మిస్. శ్రీహరి, శ్రీమతి పద్మావతీదేవిగారు మొదలగువారు నటించిన సాటిలేని చలనచిత్రము.


దుర్యోధనుని ఈర్ష్య, ధర్మజుని శాంతము, శిశుపాలుని క్రోధము శకుని తంత్రము ద్రౌపది పాతివ్రత్య ప్రభావము గాంచి పరవశముగాంచుడు.	విఖ్యాతమగు మైలవరం పాటలు, పీరా సాహెబుగారి నాగస్వరము వీనులారా వినుడు.

For Booking Apply to:-

Lakshmi Films Ltd.,

3-7, Tata Muthiappan Street, G. T. MADRAS.

Telegrams :—LUCKYFILMS, MADRAS



సంపుటము ౭ రాజమహేంద్రవరము ౧౫ మార్చి ౧౯౩౬ ౩ వ సంచిక

నిగళబంధనం

సుబ్రహ్మణ్యశాస్త్రి—సంపాదకుడు

ఫిబ్రవరి సంచిక తరువాయి

అయిదో రంగం.

(విరూపాక్షరాయని ఇల్లు. మేడముందున్న తోటలో అతనూ అచ్యుతరాయడూ పచారుచేస్తూ వుంటారు.

విరూపాక్షరాయడు—ముత్తంమీద రాజకార్యాలు తమ్ముడు సయ్యంగారు చక్కబెడుతూ వుంటారు. ఎప్పటిలాగే నగరం గోవిందరాయ్యంగారి చేతులోనూ, సైన్యం నాదెండ్ల అప్పన్నయ్యంగారి చేతుల్లోనూ వుంటాయి. అంతఃపురిమీదా దొడ్డమ్మగారి పర్యవేక్షణం వుంటుంది.

అచ్యుతరాయుడు—ఇంకో సెల విప్పించండి.

విరూపాక్షరాయడు—విషయం అంతా టూకీగా మనవి చేసుకున్నాను కాదూ! ఇంకేమి వుంది!

అచ్యుతరాయడు—వదినగారు—(అర్ధోక్తి)

విరూపాక్షరాయడు—నా రంగంలో తేకువనే మూడవ లేమిన్నీ లేదు.

అచ్యుతరాయడు—వారి తండ్రిగారు, అన్నలు—(అర్ధోక్తి)

విరూపాక్షరాయడు—దొడ్డమ్మగారికీ వారికీ అంతఃకిరణశుద్ధి లేదు.

అచ్యుతరాయడు—మరి సెమురు!

విరూపాక్షరాయడు—ఈరోజుల వెళ్ళిపోయిన వెంటనే పట్టాభిషేకం అయిపోతుంది. అది కళ్ళతో చూసి వెంటనే నేను నా మండలానికి వెళ్ళిపోతాను.

అచ్యుతరాయడు—అదేమిటి! కొత్తసంగతి సెల విప్పిస్తున్నారు.

విరూపాక్షరాయడు—నిజమే. ఇది కొత్త సంగతే.

అచ్యుతరాయడు—ఆశ్చర్యం కలుగుతూ ఉంది.

విరూపాక్షరాయడు—నాకూ అలాగే ఉంది. నే నెప్పుడూ అనుకోనిదీ ఇది.

అచ్యుతరాయడు—కారణాలు అడగవచ్చునా?

విరూపాక్షరాయడు—అన్నగారు, పెద్దవారూ స్వర్గస్థులు కావడమే. వీరనరసింహరాయలవారు నేనంటే ప్రాణాలిచ్చేవారు. కొత్త ప్రభువు లెవరైనా, మళ్ళీ నాకు ఆనాంటి చనువు దొరుకుతుందా? మొన్నటిదాకా విజయనగరిసామ్రాజ్యం నాసొంతంలాగ చెలామణీ అయినాను. ఇప్పుడు రాజబంధువులలో ఒకణ్ణి. అంతేనా!

అచ్యుతరాయుడు—అయినా ఇక్కడే ఉండే తమ మండలం పాలించుకోవచ్చు కాదూ?

విరూపాక్షరాయడు—బాగా ఆలోచిస్తే తమకే విశదం అవుతుంది. ఏమి టంటే! ఇల్లు కదలకుండా సొంత పనులే చూసుకుంటూ ఉండినా ప్రతిదినమూ ప్రభుదర్శనం చేసుకుంటూనే ఉండాలి కదా! కబురు వచ్చినప్పుడల్లా దర్శనానికి వెడుతూనే ఉండాలి కదా!

అచ్యుతరాయడు—అది నిజమే.

విరూపాక్షరాయడు—ప్రభువు ఎదట మునుపు మిత్రుడులాగ మసిలేవాణ్ణి. ఇప్పుడు భృత్యుడులాగ—(అర్ధోక్తి)

అచ్యుతరాయుడు—విస్తారంగా సెల విస్తున్నారు తమరు. అందరి మీదా పర్యవేక్షణం చేస్తూ దొడ్డమ్మగారు ఉండగా—(అర్ధోక్తి)

...విరూపాక్షరాయుడు—పెద్దన్నయ్యగారు కాలంచేశారు. [illegible] నా [illegible]గులుపట్టుకుంది. పదవి పోయినట్టూ, కొత్త [illegible]టూ కనపడింది. అవెంటనే నాకీ సంకల్పం కలిగింది. ఇప్పుడు, ఇంకా యెప్పుడెప్పుడనే స్థితిలో ఉన్నాను. ఇంకా ఎనిమిది రోజులకు గాని పట్టాభిషేకం కాదు. అంతకాలం యెలాగ గడపగలనో యేమీ తోచడం లేదు.

అచ్యుతరాయుడు—(చకితుడైనట్టు ఊరుకుని ఉంటాడు)

విరూపాక్షరాయుడు—ప్రారంభంలో అక్కడ కొత్తగానే ఉండవచ్చు. అయితే, వృష్టులమ్మిన యీవూళ్లో కష్టాలమ్మడం కంటే అక్కడి ఆకొత్తే నయం. ఇక్కడ ఉంటే పరాధీనతా, అక్కడ ఉంటే స్వాధీనతానూ. అంటే, విజయనగరప్రభువులకు మండలేశ్వరుడుగా ఉండినా, అక్కడ మట్టుకు స్వేచ్ఛ అనుభవించవచ్చు.

అచ్యుతరాయుడు—దొడ్డమ్మగారు తమర్ని విడిచిపెడతారా!

విరూపాక్షరాయుడు—మొదట బాధం లేనట్టే కనపడింది; కాని చివరికి తప్పనిసరి అయితే ఆలోచిద్దాం అన్నారు. నేను వెళ్లిపోడానికి ఒప్పుకుంటారనే నాకు ధైర్యం వుంది.

అచ్యుతరాయుడు—తమరు వెళ్లవద్దు. దొడ్డమ్మగారు నా కేలాంటి పని చెప్పినా నేను ఒంటిగాణ్ణయిపోతాను. తమరుంటే నేను అనేక సంగతులు తెలుసుకోవచ్చు. తమరు నన్ను దిద్దుతారని ఆశించి వున్నాను.

విరూపాక్షరాయుడు—తమర్ని నేను దిద్దడమా! ఎంత మాట సెలవిచ్చారూ? తిమ్మరుసయ్యంగారి వంటి మంత్రి లేకపోయినా, దొడ్డమ్మగారి వంటి సలహాదారులు లేకపోయినా, పితాల పైన యీ విజయనగరసామ్రాజ్యం తమరు నిరాటంకంగా పాలించగలరు. తమ ప్రతిభ నాకు తెలుసు. దొడ్డమ్మగారు తమమీద చాలా ఆశ పెట్టుకుని ఉన్నారు. తిమ్మరుసయ్యంగారిని దండనాధుడుగానే ఉంచడమా, మహామంత్రిగా ఏర్పరచడమా అనే విషయం ఇంకా తేలలేదు; కాని ఆరెండింటా ఒకటి తమరు స్వాధీనపరుస్తారని నేను దృఢంగా చెప్పగలను.

అచ్యుతరాయుడు—ఈ ఆలోచన యెవరిది?

విరూపాక్షరాయుడు—"పోయినవారు పోయినా, కుటుంబం విడిపోడానికి వల్లకాదు" అని చెబుతూ, వదినగారు, నేను ప్రియం బాగా ఆలోచించవలసి ఉంటుందని చాలా గట్టిగా విన్నవించినాను. ఆసూచన దొడ్డమ్మగారికి నచ్చింది. తిమ్మరుసయ్యంగారికి దండనాధుడుగా ఉండడానికే అభిప్రాయం ఉన్నట్టు తోస్తుంది.

అచ్యుతరాయుడు—అంటే?

విరూపాక్షరాయుడు—మంత్రాంగం తమ స్వాధీనంలో ఉంటుంది.

(అచ్యుతరాయుని ముఖం వికసిస్తుంది. ముఖం పక్కకు తిప్పుకుని తీక్ష్ణంగా చూస్తూ ఒక్క క్షణం ఆలోచించి, కనపడీకనపడనట్టు తల ఊపుతాడు. అదికని పెట్టి విరూపాక్షరాయుడు పెదవులు బిగించి కనుబొమ ఎగరవేస్తాడు.)

అచ్యుతరాయుడు—అయితే, తమరు తప్పకుండా యిక్కడే ఉండాలి. తమరు దొడ్డమ్మగారి చెల్లెలి కుమాళ్లు. నాకు బాగా సన్నిహితులు. ఇదివరలో మనకు గల పరిచయం, యీ పదిహేను రోజుల్లోనూ దృఢతరస్నేహంగా మార్పుచెందింది. పైగా, దొడ్డమ్మగారు మా అమ్మగారిని సొంత చెల్లెలుగా చూసుకుంటున్నారు. అంచేత నేను తమర్ని విడిచి ఉండలేను.

విరూపాక్షరాయుడు—దొడ్డమ్మగారి హృదయం కేవలమూ స్నేహమయం. దురదృష్టవశాన చిన్నదొడ్డమ్మగారికీ ఆమెకూ సరిపడలేదు కాని—(అర్ధోక్తి)

అచ్యుతరాయుడు—చిన్నదొడ్డమ్మగారు, మొదట్నుంచీ దొడ్డమ్మగారికీ, మా అమ్మగారికీ కూడా ఎడంగానే ఉంటూ వచ్చారు. నాయనగారు సమరులూ సమర్థులూ కనక సరిపోయింది, కాని, లేకపోతే గృహచ్ఛిద్రాలేర్పడి సామ్రాజ్యసంపాదనకు అవకాశాలు లేకపోవును.

విరూపాక్షరాయుడు—కాని కృష్ణరాయలవారు చనిపోవడం సామ్రాజ్యానికి చాలా నష్టం. అంటే తమరు సామాన్యులని కాను సుమండీ.

అచ్యుతరాయుడు—అనేక యుద్ధాలలో, నేను, చిన్నన్నయ్యగారికి అనేకసందిగతులు చెప్పించాను.

విరూపాక్షరాయుడు—నేనెరగనూ? అందుచేతే వదినగారూ, దొడ్డమ్మగారూ తమమీద చాలా ఆశ పెట్టుకుని ఉన్నారు. కాని కృష్ణరాయలవారు లేని లోపం సాధారణమైనది కాదు. అన్నయ్యగారు ఎందుచేత అలాంటి ఆజ్ఞ యిచ్చారో, దానికి బలం కలిగించినారనో, ప్రతీదానికీ మంచిచెడ్డలూ, సాధ్యాసాధ్యాలూ, బాధనష్టాలూ, బాగా విచారణ చేసే తిమ్మరుసయ్యగారు మారు మాట చెప్పకుండా ఆపని వెంటనే యెందుచేత నెరవేర్పించివేశారో నాకేమీ బోధకావడం లేదు: కాని చాలా పొరపాటు జరిగిపోయింది.

అచ్యుతరాయుడు—నా సందేహమదే; కాని పెద్దన్నయ్యగారు ఆధారాలేమీ లేకుండా అలాగ అనుమానపడ్డారంటారా తమరు! తిమ్మరుసయ్యంగారు మారు చెప్పకపోవడమే నాకు అనుమానం కలిగించడం లేదూ?

విరూపాక్షరాయుడు—అంతా బ్రహ్మరహస్యంగా ఉన్నది. నేనేమీ చెప్పలేకుండా ఉన్నాను. పెద్దన్నయ్యగారు అలాంటి ఆజ్ఞ యివ్వడం దొడ్డమ్మగారికి మొదట్లో తెలవలేదు. తరవాత తెలిశాటప్పటికి అంతా అయిపోయింది.

అచ్యుతరాయుడు—అలాగా?

విరూపాక్షరాయడు—తెలిసిన తరవాత వారు చాలా విచారించారు. ఇక వదినగారి విచారం చెప్పడానికే శక్యం కాదు.

అచ్యుతరాయడు—చిన్నదొడ్డమ్మగారికి అనుమానం—(అర్థోక్తి)

విరూపాక్షరాయడు—అవునవును. విన్నాను.; కాని రామ రామా! అది వట్టి నీలాపనింద తప్ప మరేమీ కాదు. ఆపాపం కించిత్తూ కూడా దొడ్డమ్మగారికి అంటదు. నేనిది చాలా గట్టిగా వాదించగలను. అది అలా జరిగిపోయినందుకు వారు చాలా దుఃఖిస్తూన్నారు. ఒక విధాన కాదు. పాయం పోవడం. నీలాపనింద రావడం—(అర్థోక్తి)

అచ్యుతరాయడు—కావచ్చు.

విరూపాక్షరాయడు—తమరు సంగతి కనిపెట్టే ఉంటారు. గుణగ్రహణంలో దొడ్డమ్మగారిని చెప్పి యితర్లని పేర్కొనాలి. ఇప్పుడు కృష్ణరాయలవారే ఉంటే పిల్లవాడి పేరుమీదుగా తమరిద్దరూ సామ్రాజ్యపరిపాలన సాగిస్తూ వుందు రనీ, తాము రామా, కృష్ణా అనుకుంటూ నిశ్చింతగా కాలం వెళ్లబుచ్చడానికి వీలుగా ఉండే దనీ దొడ్డమ్మగా రనుకుంటున్నారు; కాని దైవసంకల్పం వేరుగా ఉన్నది.

అచ్యుతరాయడు—అయితే పెద్దన్నయ్యగారి సంకల్పం దొడ్డమ్మగారికి మొదటే తెలిసి ఉంటే అది జరిగి ఉండకపోవు నన్న మాట.

విరూపాక్షరాయడు—ఇంకా సందేహమా? అసలు, అన్నగారి కేనా యీసంకల్పం స్వయంభువు కాదు. ఎవరో బోధించి మనస్సు పాడుచేసేశారు.

అచ్యుతరాయడు—తమ ఉద్దేశం—(నసుకుతాడు)

విరూపాక్షరాయడు—తెలవడం అంటూ వస్తే తమకు తెలవాలి.

అచ్యుతరాయడు—నాకు గూడా ఏమీ తెలవదు. నా కింతవరకూ రాజకార్యా లంటే శ్రద్ధ కలగనే లేదు. దినాని కొక్కమాటు అన్నయ్యగారి దర్శనం చేసుకోవడం. తరవాత స్నేహితులతో విహారాలు.

విరూపాక్షరాయడు—అవును. రాజకార్యాలలో ప్రవేశిస్తే యిక నిద్రాహారాలకు కూడా తెరపి ఉండదు. అవి మీద పడేదాకానే రాజపుత్రులకు సుఖం.

అచ్యుతరాయడు—అన్నయ్యగారు బతికివుంటే ఇప్పుడేనా—(అర్థోక్తి)

విరూపాక్షరాయడు—నిశ్చయం. ఇప్పుడైనా తమకు బెంగ అక్కర్లేదు. తమకు ఉక్కిరిబిక్కిరి కాకుండా, కార్యభారం తమ మీద క్రమాంతరాలలో మోపవలసిం దని నేను దొడ్డమ్మగారితో మనవిచేస్తాను లెండి.

అచ్యుతరాయడు—అక్కర్లే దక్కర్లేదు. వారితో తమ రలా మనవిచెయ్య నేవద్దు. పెద్దన్నయ్యగారు పోవడం తోటే నాకు అటల మీది దృష్టి పోయింది. బావయ్యగారూ, వారి తరవాత పెద్దన్నయ్యగారూ స్తవనీయంగా రాజ్యపాలనం చేశారు. వారి అకీర్తికి నేను భంగం కలగనివ్వను.

విరూపాక్షరాయడు—తమ రంత పనీ చెయ్యగలరు. తిమ్మరుసయ్యంగారు కూడా దొడ్డమ్మగారితో తమ విషయం చాలా దూరం మనవిచేసినట్టు తెలిసింది.

అచ్యుతరాయడు—వారు తప్పకుండా మనవిచేస్తారు. నే నంటే వారికి చాలా ప్రేమ ఉన్నది. తమ తమ్ముళ్లైన గోవిందరాజయ్యంగారితో సమంగా దిద్దుతున్నారు వారు నన్ను. నాశక్తి వారికి బాగా తెలుసు.

విరూపాక్షరాయడు—శక్తి ఉండడమే వస్తే అది అడగివుంటుందా? నరసరాయలవారి అంశ తమలో తక్కువగా లేదు.

అచ్యుతరాయడు—నేను దాన్ని బాగా చూపిస్తాను. నాసంగతి దొడ్డమ్మగారికి బాగా మనవిచెయ్యాలి తమరు.

విరూపాక్షరాయడు—అది తమరు సెల విప్పించాలా! అవశ్యమూనూ.

అచ్యుతరాయడు—నా కిప్పటికి సెలవు దయచెయ్యండి. మళ్లీ యింకోమాటు కలుసుకుందాం.

విరూపాక్షరాయడు—చిత్తం.

అచ్యుతరాయడు—సెలవు.

విరూపాక్షరాయడు—సెలవు.

(విరూపాక్షరాయడు అక్కడే ఉండిపోతాడు. అచ్యుతరాయడు అవతలికి వెళ్లి గుర్రం యెక్కి దౌడు తీస్తాడు.

విరూపాక్షరాయడు—అబ్బో! పెద్దయెత్తులే, పెద్దకుండలకు ఎసరుపెట్టే రకమే. (తలపంకించి) ఓహో! (అచ్యుతరాయడు వెళ్లిన వైపు చూస్తూ) పెంకతనం చూపించా వంటే నువ్వు కూడా దక్కవు. జాగ్రత్త.

లోపలకు వెళ్లిపోతాడు.

ఆరో రంగం

(తిమ్మరుసయ్యంగారి భవనం. ఒక గదిలో నిలువుటద్దంగొ యెదట నుంచుని తిమ్మరుసు కూతురు తిరుమలమ్మ మెడలో ఉన్న పూలదండ సవరించుకుంటూ వుంటుంది. దాసి తాంబూలపు పళ్లెం తెచ్చి ఒకపక్కని నుంచుంటుంది)

తిరుమలమ్మ—ఏమే?

దాసి—బావయ్యగారు వచ్చారు అమ్మా!

తిరుమలమ్మ—ఆబల్లమీద ఉంచు పళ్లెం.

(అప్పుడు నాదిండ్ల అప్పన్న వస్తాడు.)

తిరుమలమ్మ—ఓహో! సర్వసేనాధిపతులు పనిమీద వచ్చినట్టున్నారు.

అప్పన్న—అవును. సర్వసేనాధిపతిగారు చిన్న అమాత్యులవారు గారి దర్శనం చేసుకోడానికి వచ్చారు.

తిరుమలమ్మ—అయితే సెలవు పొందకుండా వచ్చారేం?

అప్పన్న—నారాక తెలిపే వచ్చానే?

తిరుమలమ్మ—తెలియజేసినంత మాత్రాన సెలవు పొందినట్లేనా?

అప్పన్న—అవునవును. నాది తప్పే, క్షమించాలి.

తిరుమలమ్మ—బాగానే ఉన్నది; కాని సర్వసేనాధిపతి అంతవారు చేసిన తప్పులకు సులభంగా మన్నన దొరకదు, తమకు వరకం విధించాను. మళ్లీ నేను సెల విచ్చేదాగా తమ రిక్కడనుంచి కదలడానికి వల్లకాదు. తమరు పెద్ద ఘాయాలోవారు కనక రాచశైదు. అకుర్చీలో శయచెయ్యండి..

అప్పన్న—తమ సెలవుప్రకారం మసులుకుంటాను. (కుర్చీమీద కూచుని) పెంకితనం చేస్తే శిక్ష యింకా పెరిగిపోవచ్చు.

తిరుమలమ్మ—అదీ బుద్ధిమంతుల లక్షణం.
(ఇలా అంటూ అతని దగ్గిరికి ఒక కుర్చీ లాక్కొని కూచుని) కబుర్లు చెప్పండీ.

అప్పన్న—కబుర్లా? నాస్థితి యిప్పుడు అడకత్తెరలో వక్కలాగుంది.

తిరుమలమ్మ—ఏమీ?

అప్పన్న—మూడువేల సైన్యం సిద్ధంగా ఉంచమని మీ బాబయ్య చీటి పంపారు. అయిదువేల సైన్యం రెండు గడియలలో కావలసివస్తుం దని మీఅమ్మ కబురు చేశారు.

తిరుమలమ్మ—అయితే?

అప్పన్న—నే నిప్పు డేమిటీ చెయ్యడం? ఇద్దరికీ సైన్యం పంపితే ఒకర్ని ఒకరు—(ఆగిపోతాడు)

తిరుమలమ్మ—మాఅమ్మగారికీ, మా బాబయ్యగారికీ కజ్జా పెంచడానికా మీ ఉద్యోగం?

అప్పన్న—అలాగే వచ్చింది—పోనీ, యిద్దరి ఆజ్ఞా కూడా తిరస్కరిస్తే?

తిరుమలమ్మ—అదెలా వీలవుతుందీ?

అప్పన్న—మరేం చెయ్యనూ!

తిరుమలమ్మ—మా అమ్మగారూ, మా బాబయ్యగారూ కూడా మీకు సమానమే కదా?

అప్పన్న—అవును. సమానమే.

తిరుమలమ్మ—అయితే, ఇక మీకు చిక్కనగా ఏమిటీ?

అప్పన్న—కాకేమీ?

తిరుమలమ్మ—ఏమీ చిక్కు లేదు.

అప్పన్న—ఎలాగా?

తిరుమలమ్మ—ఇద్దరికీ సైన్యం పంపతే ఒకర్ని ఒకరు నరుక్కుంటారు.

అప్పన్న—నేను చెప్పే దదే.

తిరుమలమ్మ—కనక మాఅమ్మగారు కావా లన్న దానిలో మా బాబయ్యగారు కావా లన్నది తీసివెయ్యండి.

అప్పన్న—తీసివేసి?

తిరుమలమ్మ—శేషం మా అమ్మగారికి పంపండి.

అప్పన్న—శాస్త్రం చెప్పినట్టుంది. ఇది అంతకంటే ఉపాయకరం.

తిరుమలమ్మ—మరి యీమాత్రం చిక్కు వదలించుకో లేనివారు తగుదు నమ్మా అంటూ ఉద్యోగాని కెలా సిద్ధపడ్డారూ?

అప్పన్న—(మొగం పక్కకి తిప్పుకుంటాడు)

తిరుమలమ్మ—అధికారం అంటే ఆట లనుకున్నారా?

అప్పన్న—(ఇంకా అలాగే ఉంటాడు)

తిరుమలమ్మ—ఉద్యోగం అంటే ఆశ పుట్టిందా?

అప్పన్న—(ఇంకా అలాగే ఉంటాడు)

తిరుమలమ్మ—అడిగినదానికి బదులు చెప్పకపోతే అదో తప్పు అవుతుంది. తెలుసా?

అప్పన్న—(ఇంకా అలాగే ఉంటాడు)

తిరుమలమ్మ—ఒక్క గడియ మీకు వ్యవధి ఇచ్చాను. ఆలోచించుకోండి. (ఎదటచూసి) నిమిషంలో వస్తా నుండండేం. (లేచి వెడుతుంది)

అప్పన్న—మహామంత్రి కూతురు. యుక్తులకు లోటా? పురుషుడైతే సామ్రాజ్యాలు నిర్మించగల జాతకం.

తిరుమలమ్మ—(లోపలకు వచ్చి) మానీలం వదిన వచ్చిందండీ.

అప్పన్న—ఆలోచనకోసం. కదూ? మాట్లాడుకోండి నేను వెళ్లిపోతాను.

తిరుమలమ్మ—మేమే అవతలికి వెడతాం, మీరిక్కడే కూచోండి.

అప్పన్న—వద్దువద్దు. మీరే యిక్కడ మాట్లాడుకోండి. (లేస్తాడు)

తిరుమలమ్మ—వల్లకాదు. మీకు వరకం, తెలుసా?

అప్పన్న—క్షమించండి. (కూచుంటాడు)

తిరుమలమ్మ—(ఎదట చూసి) రావచ్చు వదినా!

(అపుడు నీలమ్మ పురుషవేషంతో వస్తుంది)

నీలమ్మ—అన్నయ్యగారు మమ్మల్నొక కంటితో చూస్తూ ఉండాలి.

అప్పన్న—అందు కడ్డేమిటి చెల్లాయీ? నాస్థితికి తగిన సాయం చేస్తాను.

నీలమ్మ—అడ్డు రాకుండా ఉంటే అది పదివేలు. సాయం ఏమాత్రం చేసినా కోటిగుణితమే.

అప్పన్న—సాయం కూడా చేస్తాను.

తిరుమలమ్మ—పోనీ, మీరొకమాటు అవతలికి వెళ్లండి.

అప్పన్న—ఎక్కడ కూచోనూ?

తిరుమలమ్మ—ఈపూటకి మీయిష్టం.

అప్పన్న—మహాప్రసాదం. (వెళ్లిపోతాడు)

(నీలమ్మ ఆశ్చర్యంతో చూస్తుంది. తిరుమలమ్మ గంభీరంగా చూస్తుంది)

తిరుమలమ్మ—పూచో వదినా!

నీలమ్మ—(నవ్వుతూ) ఇంకా పూచో మంటావా!

తిరుమలమ్మ—(పళ్లెం యెదుట ఉంచి) తాంబూలం వేసుకో వదినా!

నీలమ్మ—నువ్వే యిలా అంటావేం వదినా! నా కథ నీకు తెలవనిదా?

తిరుమలమ్మ—నిశ్చయం అయేదాకా—(అర్థోక్తి)

నీలమ్మ—ఇంకా సందేహమే?

తిరుమలమ్మ—కోయగూడేలా, చెంచుగూడేలా వెదకడం అయిందా!

నీలమ్మ—అంతా అయింది. నా పాపం పండిపోయింది. ఇక అసంగిరి యెత్తడు, మనన్నూ, దిక్కు చెడిపోతాయి. అగ్నిహోత్రంలో ఉరకడానికి ఎయ్యేదేర వచ్చాను. వ్యవహారం యెరిగి తిరిగితే యిదే కష్టసాగరం. యోగం ఉంటే మళ్లీ కలుసుకుంటాం. అత్తయ్యగారి సెలవు పొందడం అయింది. ఇక నీ ఆశీర్వాదం కోసమూ, నీ సెలవు కోసమూ వచ్చాను.

తిరుమలమ్మ—శుభం. నీకు జయం కలుగుతుంది. నీకోరికా, నీపూనికా తప్పకుండా నెరవేరుతాయి. నీచాకచక్యం యెంత మాత్రమూ వ్యర్థం కాదు. నీసాహసం స్తవనీయమే అవుతుంది. నీమొగమీద కళ యేమీ తరగిపోలేదు. మా అన్నయ్య బతికే ఉన్నాడు. నువ్వు మహారాణీవి అవుతావు. సందేహం లేదు.

నీలమ్మ—అంత అదృష్టమా నాకు వదినా! దాని మాట అలా వుండనియ్యి. ఇది యిదివరకు వెళ్ల వేళ, ఆలస్యం అయితే కార్యం చెడిపోతుంది. తొందరగా సెలవిచ్చి పంపెయ్యి వదినా!

తిరుమలమ్మ—నిన్ను విడిచిపెట్టలేను వదినా! కాని నువ్వు కొండంత పనికి పూనుకుని ఉన్నావు. కనక అడ్డుపెట్టను. వెళ్లిరా. నీకార్యం సఫలం అవుతుంది. నువ్వు మళ్లీ యిక్కడికి వచ్చి నాకు సంతోషం కలిగిస్తావు. ఏమీ అనుమానం లేదు.

(తిరుమలమ్మా, నీలమ్మా కౌగిలించుకుంటారు. ఒకర్ని ఒకరు విడిచిపెట్టలేక, విడిచిపెట్టలేక విడిపోతారు. నీలమ్మ వెళ్లిపోతుంది.)

తిరుమలమ్మ—వదిన కది చివరి పరీక్ష. రాక్షసుడు, ఏ జోలాంటి దాని కేలాంటి గతి తెచ్చిపెట్టాడూ?

............ఉసురు తగలదూ అపురిక్కి!

ఏడో రంగం

(ఒక కొమ్మ నగరు. ఒక గదిలో కుడిడొక్కలో నుంచి రక్తం కారుతూ ఉండగా "చచ్చాను బాబోయ్" అంటూ ఒక దాసి కూలబడుతుంది. "ఏమిటే, ఏమిటే" అంటూ పరుగుపరుగున వచ్చి యింకో దాసి దాన్ని పట్టుకుంటుంది.)

మొదటిదాసి—డొక్కలో పొడిచాడే! చచ్చానే! పేగులు పైకి వచ్చాయేమో చూడూ.

రెండోదాసి—పేగులూ లేవు. పట్టుకొంపలూ లేవుగాని— యేదీ! చూపించియ్యి! (చూసి) పెద్ద గాయమే. ఎవడే పొడిచి నాడూ!

మొదటిదాసి—ఎవడో నా ప్రాణాలకు దాపరించాడే నాయనా తల్లీ! (ఏడుస్తుంది)

రెండోదాసి—ఎవడే వాడూ?

మొదటిదాసి—ఎవడో అమ్మగారి మట్లాడ్తున్నాడు. "బాగా ఉన్నావటే గంగా" అంటూ వచ్చాడే వాడి ముండ తెగా.

రెండోదాసి—నువ్వెరుగవూ!

మొదటిదాసి—వాడి మొగం నేనెప్పుడూ చూడలేదే. అమ్మగార్ని చూడాలనగా అనుమానం కలిగి, అదీ యిదీ అడుగుతూ ఉండగా ఆడుకుంటూ బుల్లిబాబు ఇలా వచ్చాడు. వెంటనే ఆ వచ్చినవాడు, కైజారు దూసి బుల్లిబాబుమీదకి ఉరకాడు. గభీమని నేనడ్డొచ్చాను. తప్పిపోయి ఆపోటు బుల్లిబాబు చేతికి తగిలింది. రెండోపోటు నా కిక్కడ తగిలింది. ఎలా పోయాడే వాణ్ణి కోసెయ్యా!

రెండోదాసి—బుల్లిబాబేమయినట్టూ? అపాయం కలగలేదు కదా? (వెళ్లిపోతుంది)

మొదటిదాసి—నువ్వూ ఉండవె నన్ను విడిచి వెళ్లిపోతావటే?

రెండోదాసి—ముందు బుల్లిబాబు సంగతి చూడాలి. లేకపోతే మన పని ఉప్పుపాతరే. ఓర్చుకో, చూసి వస్తాను. (వెళ్లిపోతుంది)

మొదటిదాసి—(లేచి) నాకోడుకోయ్! నాపుత్రుడోయ్! నేనిక బతకనోయ్! నా ప్రాణాలకు వాడొక్కడే దాపరించాడు? (ఏడుస్తూ లోపలకు వెళ్లిపోతుంది)

సశేషం

నవ్యసాహిత్య పరిషత్తు—ఒక జవాబు

ఆర్యా!

కాకినాడలో జరిగిం దని చెప్పబడే నవ్యసాహిత్యసభ విషయమై "కాకినాడనగరప్రముఖులు దీనివిషయంలో ఔదాసీన్యం చూపించడం ఆశ్చర్యకరంగా ఉన్నది" అనీ 'ఆహ్వానసంఘంవారు సాహిత్యపర్యాలోచనవిషయం కార్యక్రమంలో చేర్చనే లేదని వ్రాశారు, శ్రీవారి ప్రబుద్ధాంధ్ర సంపాదకీయంలో ఈసందర్భంలో కొన్ని సంగతులు తెలియజేయవలసి ఉంది.

మొన్న, ఇక్కడ జరిగిన నవ్య నవ్యసాహిత్యసభకు, ఆహ్వానసంఘసభ్యులు కావలసిన నావంటివాళ్ల దగ్గరకు కొందరు వచ్చారు. మాకు చేతనైన చందా యిచ్చి కొందరము సభ్యులైనాం. అంతే.

ఆహ్వానసంఘం ఒక్కనాడైనా సమావేశపడటం కాని, సభాకార్యక్రమం ఏర్పాటుచేయడం కాని, అధ్యక్షుణ్ణి ఎన్నుకోవడం కాని, సభాకార్యక్రమం చేయడానికి ఒకరిని ఆహ్వానించడం కాని, నిర్ణయించడం మాకెవ్వరికీ తెలియలేదు. ఆహ్వానసంఘసభ్యుల సభ్యులకు [illegible] కార్యక్రమం తెలియలేదు. ఇవ్వలేదు. కార్యక్రమం జరిగిన దినంలో గాని యితరయేర్పాట్లలో గాని ఆహ్వానసంఘం యేనాడూ ఆలోచించనే లేదు.

విషయనిర్ణయసభ అనేది జరిగిందా? ఏ నవకవిత్వాలు, వాటి విషయమై చర్చలు, నిండుసభలోనైనా వస్తాయని ఆశించాము. అదీ లేదు.

నవ్యసాహిత్యపరిషత్తు, నవయుగంలో ఉన్న భావాలవారికి అక్కడ అవకాశం ఇచ్చి, ఏవిధంగా భాషను వాఙ్మయాన్ని అభివృద్ధి చేయవచ్చో చర్చించి, నిర్ణయం చేయాలె. కావలసినంత కార్యం ఉన్నది. చేయ వలసినవంటే: వ్యావహారికభాషకు ఒక పద్ధతి, ఒక దారి లేక, ఎవరికి వారి స్వంతభాషలు ప్రాంతీయభేదాలు హెచ్చిపోతున్నాయి. అన్ని ధ్వనులు వ్రాయగలిగేట్లు మన లిపిలో ఇప్పుడు వేసి కొత్త సంకేతాలను కల్పించుకోవడం. విజ్ఞానశాస్త్రాలకు, పాశ్చాత్యాదులను సంబంధించి భాషలో లోపంగా ఉన్న ఎన్నో సాంకేతికపదాల్ని సృజించడం. ముఖ్యమైన ఆవశ్యకమైన పను లెన్నో ఉన్నవి. జాత్యభివృద్ధికి తోడ్పడే రచన లన్ని—చరిత్ర, ప్రకృతిశాస్త్రములు, నాటకాలు మొదలయిన వన్ని—ప్రకటించి వాఙ్మయాన్ని అభివృద్ధి చేయాలి. ఇవన్నీ వదలి వేయడం ఏవో కొన్ని పాటలు పద్యాలు మాత్రం నవ్యసాహిత్యం అని గర్జించడం జరుగుతోంది.

ఆంధ్రసాహిత్యపరిషత్తులో కనబడే సంకుచితభావాలు లోపాలు సవరించి, విశాలభావంతో ఈపరిషత్తు నవ్యసాహిత్యానికంతటికి పరిషత్తు అవుతుం దనే ఆశతో ఉండి, కొంతమంది మేము సభ్యుల మయ్యాం.

చేతనైనంతమట్టుకు డబ్బు సహాయం చెప్ప, ఇతరవిషయాల్లో ఆహ్వానసంఘసభ్యుల ప్రమేయం లేకుండానే ఆసభ జరిగింది. యాజమాన్యం అంతా ఆసభానాయకు లయిన కొందరు వ్యక్తులే వారికి ఉచితం అని తోచిన విధంగా జరుపుకున్నారని వింటున్నాము. ఆవిషయంలో కాకినాడపౌరులమీద, ఆహ్వానసంఘంవారిమీద బాధ్యత పెట్టడం న్యాయమేనా?

కాకినాడ
౨౬-౨-౩౬

చిత్తగించవలెను.
మా. వెం. పి. క. రంగాచార్యులు
(వకీలు)

(ఈలేఖ చూస్తే, మొన్న కాకినాడలో జరిగిన నవ్యసాహిత్యపరిషత్తు నిర్వహించడంలో ఆహ్వానసంఘంవారికి ఎలాంటి జోక్యమూ లేనట్టూ, చందా లివ్వడంతో వారి పని ముగిసినట్టూ, పైగా, వారిలో అనేకులు పరిషత్తుకు రాలేనట్టూ, రావాలన్నా ప్రవేశానికవకాశాలు కల్పించనట్టూ కనబడుతూ ఉంది. ఇంతేకాకుండా "యాజమాన్యం అంతా ఆసభానాయకు లయిన కొందరు వ్యక్తులే వారికి ఉచితం అని తోచిన విధంగా జరుపుకున్నారని వింటున్నాము" అనడంవల్ల ఆహ్వానసంఘంవారిలో అనేకులకు ఈసంవత్సరంలో పరిషత్సంబంధం కలిగినట్టూ, అది పేరుమాత్రంగానే ఉన్నట్టూ స్ఫురిస్తూ ఉంది. అయితే: ఆహ్వానసంఘాధ్యక్షులయిన శ్రీ వెంకటరామశాస్త్రిగారు ప్రారంభంలో తమ స్వాగత ఉపన్యాసాలు వినిపించి ఉన్నారు. కార్యదర్శులలో ఒకరైన సమయమంతుల సచ్చిదానందంపంతులు గారు కూడా ఒకటిరెండుమాట్లు వేదిక యెక్కి ఏవో కొన్ని సంగతులు తెలవిచ్చి ఉన్నారు. అయినప్పుడు రంగాచార్యులుగారు చెబుతూ ఉన్నది ఎంతవరకూ నిజం? ఆచార్యులుగారి కథనం అబద్ధమని కాని, నిజం అని కాని నిర్ధారణగా చెప్పడానికి మాకేమీ ఆధారాలు లేవు. కాని వచ్చి ఉన్నవారందరూ ఆహ్వానసంఘసభ్యులు, సమావేశంలో, అంటీముట్టనట్టు ఉండడంవల్లనే ఏవో కొన్ని అసందర్భాలు ఏర్పడినట్టు దీనివల్ల మాకు అవగాహన అవుతోంది. నిజానికి అలాంటి సన్నివేశాలు ఉండడమే వస్తే ఆహ్వానసంఘాధ్యక్షులూ, కార్యదర్శులూ కూడా ఏకకంఠంగా ప్రతిఘటించడం చాలా అవసరం. నవ్యసాహిత్యనిర్మాతలకు ఆంధ్రసాహిత్యపరిషత్తు ఆదరంగాని, ప్రోత్సాహంగాని కలిగించడం లేదు. అసలు, వారి కందులో స్థానమే లేదు. ఇలాంటి స్థితిలో అత్యవసరంగా ఏర్పడిన నవ్యసాహిత్యపరిషత్తులో కూడా కొందరు నిరంకుశాధికారం చెలాయించడమూ, ఆశ్రయం యిచ్చిన ఆహ్వానసంఘంవారికి కూడా అందులో తగినంత బాధ్యత లేకపోవడమూ—ఇలాంటి సన్నివేశాలు కోరదగినవి కావు. కాలదృష్టి యెరుగని ముసలిపండితులకు కనపడకపోయినా, తెనుగుదేశంలో యిప్పుడు నవ్యసాహిత్యం హుటాహుటి సడికలతో పెంపందుతూ ఉంది. దానివల్ల యువకులలో చాలామందికి చిత్తసంస్కారం కూడా కలుగుతూ ఉంది. ఈకారణంవల్ల నవ్యసాహిత్యమునకు ఇప్పుడు పరిషత్తు ఏర్పడడం చాలా అవసరంగా ఉంది. ఏర్పడనే ఏర్పడింది కూడాను; కాని అడుగులోనే హంసపాదన్నట్లు ఈఅసందర్భా లేమిటీ?

సంపాదకుడు)

వీరరసము.

జమ్ములమడక మాధవరామశర్మగారు

మానవుని సహజమైన అంతరంగ వలయములో హేతుసాపేక్ష ఉండదని మనవిచేశాను. తామసవృత్తిలో అపురుషార్థ్యమయిన బాహ్య రసాపేక్షను అపహాసము చేయలేము. సత్త్వప్రవృత్తి సుఖోన్ముఖమై సర్వసమాన్యానంద లోకాశ్రయము, అయినా [illegible] ఒక విశేషాన్ని ఈ సిలలంలో అవగాహనం చేసుకోవాలి.

సాత్త్విక విశేషములలో సృష్టితత్త్వము కూడుకొన్నది. ప్రళయ [illegible]స్యమును తామసము కబళించుకొన్నది. పౌరాణిక ప్రయోగావేశంతో చెప్పితే "శూన్యము నుండి ఉత్పత్తి, శూన్యములో ప్రళయము" అని అనక తప్పదు. [illegible] బ్రహ్మమునుండి సృష్టి వెలువడింది. బ్రహ్మములో లయము పొందిన దనటం సమంజస సిద్ధాన్తం. మనస్తత్త్వ తత్త్వంలో ఈ నిర్ణయముంటుంది. అద్వైతులలో [illegible]. "[illegible]" అనుభూతి అద్వైతులలో బ్రహ్మ [illegible] ఉన్నది. [illegible] ఐక్యం ఉండదు [illegible]. ఒక రజ్జువును [illegible] సర్పంగా [illegible]. [illegible] బిందువు ఉత్పన్నమయినట్లు అభాసించు [illegible]. అద్వైతంలో [illegible] అవ్యాహతంగా ధ్వనించుతుంది. బిందువులో నుండి సృష్టి, బిందువులోనికి సంహారము అనే విషయాన్ని [illegible] వేదములు అనుభవములోనుండి చూపించాయి.

[illegible]లో మునుగుతున్న [illegible] సృష్టి సంహారములు ఏకరూపముగా గోచరింపవు. [illegible] అధ్యాత్మ భావ్యమగ్నంగా [illegible] పూర్ణభావము ఏకత్వజ్ఞానము సుప్రకాశములవుతవి.

సాత్త్విక తామసములకు [illegible] సృష్టిలో భేదముంటున్నది. విశిష్ట దృష్టిలో ఐక్యముంటున్నది. తామసము లోకానుసంగంతో ఉన్నా [illegible] వ్యతిరేక ప్రవృత్తి అవసరం. తామససంగము మొదటి [illegible], [illegible] అనుసక్తమైన భేదకలన ఉంటుంది. [illegible] ఆ భేదభావన సంహృతమవుతుంది. ఈ అవస్థలో ఐక్యానుభవ్యం కావచ్చు.

ఇంద్రియలక్ష్యమయిన బాహ్యసదార్థ సముదాయం [illegible] వ్యాపారములో నిమిత్తమయినా [illegible]నుసంధానమును అనుసరించితే అనిమిత్తజ్ఞానం కుదురుతుంది. [illegible] అంగీకృతవిమర్శ కాబోయినపుడు ఈ ఐక్యానుగృహీతమయిన అనిమిత్తజ్ఞానం అపేక్షితము. తామసమును కార్యసాధనముగా వలచినపుడు ఈ విమర్శ అక్కరలేదు.

ప్రళయములో బిందుస్థితి, సృష్టిలో బిందుస్థితి ఉంటుందని మనవిచేశాను.

ప్రళయము సృష్టి వీటి ఐక్యావస్థమయినవృత్తి ఇక్కడ వీరరసములో అవసరము.

వీరము తామససాత్త్వికము. నిమిత్తజ్ఞాన సహకృతమైన తామసప్రథమాంశము—దానిననుసరించి ఉపభోగ్యమవుతున్న సాత్త్వికతుర్యాంశము కలసికొన్నపుడు వీరము కలుగుతుంది. తామసప్రథమాంశంలో ఉత్కటావేశంతో కూడుకొన్న సంరంభము గోచరింపక తప్పదు. తామసప్రవృత్తి వీరరస బీజావాపనక్షేత్రము కొంత ప్రథమక్షణంలో ఉత్పన్నమయిన సంహారికలన అవశ్యకము. తామసమైన కార్యారంభము ఉత్కటావేశము. ఆరంభము సహార్ష ప్రవృత్తి కాదు. అవ్యప్రవృత్తి ప్రవృత్తి కాదు. ఆరంభము అవ్యప్రవృత్తి స్వరూపము. సహర్ష ప్రవృత్తి కార్యపథంలో గోచరించే ప్రవర్తనము. ఈ సంరంభావేశము వీరవ్యక్తి హేతువు. సాత్త్వికములోని సుఖానుభవము దీనిలో మిళితమై సమగ్రత్వమును సంపాదించి వీరమును [illegible]గా చేయగలుగుతుంది. అందువలన తామససాత్త్వికము వీరరసము. సుషుప్తిలో జాగ్రదవస్థ సమాధిరీతిగా తామసములోని సాత్త్వికము [illegible]లో సమానమవుతుంది. హాయిగా నిద్రపట్టింది. 'సుఖమహమస్వాప్సం' అనే ప్రత్యభిజ్ఞ సుషుప్తి జాగ్రత్తవల్ల కలుగుతుంది. నిద్రాంతమునందున్న [illegible] [illegible] కాదు. అది "[illegible]" అన్నట్లు సుఖానుభవప్రత్యభిజ్ఞ [illegible]. ఆ[illegible] తామసములోని సాత్త్వికం ఉత్కటావేశ [illegible]. హృదయ [illegible]లో జ్యోతిర్మయమైన జీవాత్మ శ్వేతవర్ణముతో ఉన్న పూర్వ [illegible]తో ఉంటే ధర్మము కలుగుతుంది.

[illegible] "దానాదికృపా [illegible]" అనుమెల్లనే వీరరసము. "మహేంద్రదైవతో హేమవర్ణో యం [illegible]" అని వ్రాసిన విశ్వనాథుని [illegible] వచనం [illegible] కాదు. ఈ వీరరసమును [illegible]యవిక్రాంత్యనుభవము [illegible] భేదమును సంపాదించింది. ఈ భేదప్రస్తావనమును మరల మనవిచేస్తాను.

కార్యారంభసంధానములో ఆత్మానందప్రకాశము విస్తారోపాధకమయితే అది వీరరసము. చిత్తవృత్తిలోని విస్తృతి అహంతాప్రత్యయ పురపూర్వకము. "అహమేవ [illegible]" అనే పూర్ణాభిమానం హృదయంలో నిబిడమయినప్పుడే విస్తృతి కలుగుతుంది. ప్రాణిసామాన్యము అంతటా ఉత్కర్షను కోరటం సహజము. ఈ ఉత్కర్ష తన [illegible]లో [illegible]చేది గాని గొప్పవాడని తాననుకొనే వాళ్లలో ప్రకాశించదని కావచ్చు. తనకు అనుభవంలో ఉన్న దానిపైన ఆకాంక్ష ఉండదు. అందువలన ఉత్కర్ష అనుభూయమానమవుతూ ఉంటే అశకలుగదు. అహంకారప్రాంత అధిక్యమును అనుసరిస్తుంది. జగత్తులో జని ధర్మముతో ఉన్న జంతువు సుఖాలసమైనా శోకాకులమైనా ఉపహాసశీలమయినా అభిమానప్రాణతతో ఉండక తప్పదు. ఈ మానిత్వమే చిత్తవిస్తృతిహేతువు. మానసికశక్తివలన ఈ వీరోపాధిక విస్తారమును నిర్ణిద్రతకలుగవచ్చు కాని విస్తారము సహజముగా ఆత్మధర్మము. ఆత్మధర్మము ఉపభోగమార్గంలో ప్రవేశించినపుడు ఉదాత్తరీతినే అనుసరించుతుంది. అందువలన "ఉత్తమప్రకృతిర్వీరః"

ధీరోదాత్త నాయకుడే వీరరసాశ్రయయోగ్యత కలవాడు. ధీరోద్ధతంగా వీరవర్ణనము ఆస్వాద్యం కాలేదు. వీరరసము ఉత్తమ ప్రకృతి అంటే "ఉత్తమా చమత్కారాశ్రయాధారాయుక్త తయా రసాంతరాదుత్కృష్టా ప్రకృతిః స్వభావోయస్య" అని కూడా అర్థం చెప్పవచ్చు. అని శ్రీరామ నరణి అన్నాడు.

అలంకారికులు చేసిన సంఖ్యానపద్ధతినిబట్టి రసముల క్రమము భావమునకు రాదు. అసలు రసములలో స్వపరవిభాగము లేనట్లే వారి తారతమ్య విచక్షణకూడా ఉండరాదు. అయినా అద్వైతవాదంలో మాదిరి ఉపాధి భేదమునుబట్టి క్రమికత తప్పదు.

"శృంగారహాస్యకరుణాః వీరాద్భుతభయానకాః" అని కొందరు "శృంగారవీరకరుణాద్భుత" అని కొందరు "శృంగార హాస్య కరుణా రౌద్రవీర భయానకాః" అని కొందరు చెప్పినవచ్చినట్లుగా రసము చెప్పుతూ అట్లాంటి క్రమికతానుసంధానంలోను స్వారస్యాన్ని కూడా నిర్ణయించారు. కాని సాహిత్యసారసర్వస్వంలో వీరరసము మూడవ శ్లోకములో మొదటిది.

శృంగారము తరువాత ప్రాధాన్యమును వీనాదరము మును వహించిన రసాలలో ఇది మొదటిది. అనుకరణ దేవ్య వాగీశుడు రసాంతరోత్కృష్టస్వభావాన్ని దీనికి అంగీకరించాడు. వీరరసము నకు ఉన్న ప్రాధాన్యవిషయమై సామాన్యముగా ఎవరికీ అసూయ ఉండదు. దీనికి ఇంత ప్రాధాన్యం ఎందుకు రావాలి? అని కూడా లోకం ఎప్పుడూ ప్రశ్నించదు. దీనికి ప్రాధాన్యం ఇగ్గినట్లు కనపడితే కారణం ఏమిటో? అనే ఆలోచన కలుగుతుంది. ఇప్పటి నీరసవరాదకాలంలో వీరరసాన్ని గురించి అంతగా లేకపోవటం భారతదౌర్భాగ్యం.

వీరరసములో ఉత్సాహము స్థాయిభావము. ఇది అంతఃకరణ ధర్మ యములో ఈ ఘటముచలన అభివ్యక్తమైన అనందము దీనిలో ఉంటుంది. ఉత్కటావేశములో కూడుకొన్న ఉత్కృష్టేచ్ఛాసంస్కారబద్ధమయితే సహజముకావచ్చు. ఇన్నాళ్లకు లానా రూపములున ఈ నైసర్గికేచ్ఛ ఉదాత్తత్వమును సంపాదించి జీవితమును అన్య ప్రాయము చేయగలుగుతుంది. ప్రాక్తన్యయపూర్వవాసనాగతమయితే అధ్యాత్మికమైన ఇచ్ఛకూడా కలుగవచ్చు. నైసర్గికాధ్యాత్మికేచ్ఛలకున్న సూక్ష్మభేదమును నిరావాంతర ప్రభేదముల నెట్లెరుగుము నిర్ణయించుకోవాలి. అన్నివిధములయిన ఈ భేదములలో అధ్యాత్మికేచ్ఛ సమున్నతిని సంపాదించుతుంది. నైసర్గికేచ్ఛవలన ఒక ధర్మము లోనో, దానములోనో, యుద్ధములోనో, విశేషాసక్తి కలుగవచ్చు. సాంప్రయోగికమైన ఇచ్ఛ వీరభేదములలో ఏది దేవ్యాపు. ఈఇచ్ఛ వీరసామాన్యమునుబట్టి ఉండదు. సాంసర్గిక—ఔపమానిక—ఆభియోగికేచ్ఛలతో కలయిక పొందిన ఉత్సాహము పరపుష్టమయినా పరాంగభావము పొందుతుంది. ఈమూడు ఇచ్ఛలలో తనకు అభిమతమయిన పదార్థముయొక్క సంసర్గమువలన—సాదృశ్యమువలన, అనుసరణమువలన తదన్యమును విషయముగా చేసికొనటం ఉన్నది. అందువలన తదన్యవిషయకేచ్ఛ అభిమత పదార్థానుగతము కావలసినదే. ఉంత్రోతుకు పావలాలంచం ఇవ్వటం అధికారి అనుగ్రహం కోరకేగా.

ఇది కాక అహార్యకేచ్ఛనుగూడా పరిగణనలో చేర్చాలి. ఇచ్ఛా సముత్పత్తి అనుకరణ ప్రభావమువలనకూడా అవుతుంది. పూర్వ కాలంలోని ఆదర్శపురుషుల అనుకరణం, ఇప్పటి మహనీయుల అనుకరణమూ నైసర్గికమైన ఇచ్ఛను పోషించి ఆస్వాదపథంలో ప్రాధాన్యము పొందినపుడు ప్రత్యేకంగా ఎన్నవలసిందే. ఒక దొంగవేషం ఇందులో కూరబడుతుంది. 'అహమేవం విధః' అనే అహంకారప్రాణాలు తనకు ఉండుటం కాక లోకము అనుకోవాలని వాంఛితేచ్ఛతో ఉండటం. తనప్రవృత్తి ఎట్లా ఉన్నా సరే శ్రోత్రియ బ్రాహ్మణవేషం వేసి "వీడు అవాయకుడురా" అని లోకంఅనుకొనేటట్లు ప్రవర్తనచేసే తెలగాణ్యులమాదిరి. ఈవాంఛితేచ్ఛానుగతమైన ఉత్సాహము రసవాక్యాంగ స్థాయిత్వముతో ఉండి ఆస్వాద్యము అవుతుందో కాదో భావకప్రభాతలు విమర్శించాలి.

ఉత్కటావేశావిష్టమైన చిత్తవృత్తి జౌన్నత్యాభిలాషతో ఉండగా, కలిగే అనుభవములనుబట్టి ఉత్సాహోపాధులనుబట్టి వీరరసమునకు కలిగిన ప్రభేదములను అలంకారికులు అనేకరీతులుగా సంఖ్యానించారు. భరతుడు "దానవీరం ధర్మవీరం యుద్ధవీరం తథైవచ, రసంవీరమపి ప్రాహ బ్రహ్మా త్రివిధమేవహి" అన్నాడు. "దానధర్మయుద్ధైర్దయయా చ సమన్వితశ్చతుర్ధా" అని విశ్వనాధుడు దశరూపకంలో "హాసో వీరరసస్య శృంగారరసస్యేవ ప్రకారా నియామయితుం శక్యంతే" అని వ్రాసి సత్య చండీత్యాదుల పేరులను కూడా పండితరాజు ఉదహరించాడు. అచ్యుతరాయలు ఇంతటితో తృప్తిపొందలేదు. దానదయాధర్మ సత్యపిద్యాతపోయత్న త్యాగయోగక్షమాసంపద్రూపక లాగానాహింసా స్వర్గార్థపిత్రువాక్య భక్తి వీరములను వ్రాసి కొంత వీరముగూడా గ్రహించుకొన్నాడు. "నచైవమస్యా సంఖ్యాత్వందోషః" అన్నాడు—రసభేదబాహుళ్యమును అనుసరించిన రసవైపుల్యను అలంకారికులకు అలంకార మేసటు అనంతత్వప్పుడు ఇంకా భేదాలు ఊహింపవచ్చు—ముఖ్యమైన భోజనవీరం కలుపుకోండి ఇట్లా కలగలుపు చేయదలచుకొన్నప్పుడు తక్కువసంఖ్య యుండదు.

అలంకారికుల అభిప్రాయములో వీరరసమునకు ప్రాధాన్యము ఉన్నది. రూపకశ్రేణిలో సర్వప్రధానమైన నాటకములో వీరశృంగారముల నే ప్రధానముగా ప్రతిపాదించాలన్నారు. ఆనంద వర్ధన మతానుసారంగా సర్వరసయోగ్యతే నాటకానికి ఉన్నా శృంగారవీరములలో అన్యతరము ప్రధానప్రతిపాద్యమయితే నాటకానికి అనితరశోభకలుగుతుందని సహృదయులు అంగీకరించుతున్నారు. శ్రవ్యకావ్యమార్గములోకూడా ఒకప్రక్క శృంగారం వేరొకవంక వీరం సామాన్యంగా సమానంగా పరుగెత్తుతున్నవి. శృంగారంమాదిరిగా వీరరసంకూడా అందరకూ అనుభవపథంలో అందు

బాటులో నే ఉన్నది. అస్వాభావికమైన ఆలోచన పెట్టుకోకుండా ఆలోచించితే వీరరసం ఎందుకు ప్రధానం కాదు? ఇది అప్రధానమా? అని మానిలోకం అనుకోకతప్పదు. వీరరస ప్రభేదాలలోని మహత్త్వము వీరమునకు గొప్పతనమును సంపాదించినది. సత్యజీవన విధానం పరిశీలించితే వీరానుభావం అంతటా సహజంగా [illegible] దానస్వభావ, దయా భేదాలలో పరలోక కాంక్షయే ఫలమౌలను [illegible] ఇతర భేదాలలో ఐహికానుభవం [illegible] సేఉన్నది. స్వోపకారం, పరోపకారం కలసి అవిరోధభావంతో వీరంలో సమన్వయమును చేస్తున్నవి. [illegible] వీరమే [illegible].

[illegible] ప్రధానముగా [illegible] సంపాదించుకొన్నదవీరమే. [illegible] మూలము [illegible] వీరమే మూలము. వీరములో అనుకరించుకొనినా [illegible] ఉన్నది.

[illegible] జీవము లేదు. [illegible] ప్రసాదించువారికి [illegible] లోనే [illegible] కూడుకొన్నది [illegible] అనుసూత్రమయింది. [illegible] ప్రపంచములో [illegible] లేదు. [illegible] ఉండనేపోదు.

[illegible]

[illegible] పాలకుడు పోషకుడు [illegible] కూడ అవకాశము లేదు. రాజకీయతంత్రవేత్త [illegible] విహారవిద్యారణ్యుడు [illegible] వీరోత్సాహముకలవానికి [illegible] సర్వమూను. మనతంత్రములు [illegible] మనకు [illegible] సిగ్గు.

అందువలన వీరములో కూడుకొన్న ఉత్తేజనశక్తి విశ్వావిర్భావమునకు నిత్యజీవము పోసినది. వృక్షమూలములో కూడుకొన్న వీరరసము అంతటా సమరసముగా వ్యాపించి స్థితిని సంపాదించింది. వీరరసప్రవాహము విశ్వసముద్రానికి జీవనధార. ఎడతెగని ఈరసధార అంతర్లీనమైనా విశ్వరూపము.

ఇట్లాంటి వీరరసమునకు అవ్యాహతమైన ప్రాధాన్యమును అంధలోకమైనా అపలాపముచేయదు. ఈవీరరసము నానారూప విహారి అయినా అలంకారికుల ఆర్థిక దృష్టిలో ప్రధానముగా యుద్ధవీరము స్వరూప సాక్షాత్కారము చేసింది ఐహిక ప్రయోజకములకు మాదిరి. పారలౌకిక ప్రయోజన సంపాదకములకుగూడా నైతిక, యుద్ధవీరమె మూలమని భావకమూర్తులు భావించి ఉంటారు. అందువలన విభావానుభావవ్యభిచారిభావములను యుద్ధవీరానుగుణ్యంగా కూర్చారు. "ప్రతినాయకవర్తి నయవినయాసంమోహాధ్యవసాయ [illegible] ప్రతాప ప్రభావ విక్రమాధిక్షేపాదివిభావః స్థైర్యధైర్యశౌర్యగాంభీర్య త్యాగవైశారద్యాద్యనుభావః [illegible] మతిస్మృతి గర్వామర్ష మత్యావేగ [illegible] దివ్యభిచారి ఉత్సాహస్థాయి భావశ్చర్వణీయతాంగతో వీరః" కావ్యానుశాసనం 77 Page హేమచంద్ర విరచితం.*

[illegible] లమార్గంలో ప్రవర్తింపజేసేది యుద్ధవీరమే. [illegible] అనుభవంలో జీర్ణంచేసుకొన్న ప్రజాపాలకుల [illegible] సిద్ధరసాయనౌషధముగా ప్రజాసామాన్యము [illegible] సేవింపచేసారు. అగుళికలు గళబిలములోనే యుండ [illegible] అయినశాంతకాంతులు [illegible] దిగపోయినారు. ఈవీరప్రవాహము [illegible] అందువల్లనే శృంగారములో కూడా ప్రవేశించింది. శృంగారము దీనితో మైత్రి చేసుకొన్నది. వ్యవధానం ఉండరాని కామినీకాముకులమధ్యకూడా ఒక్కొక్కప్పుడు [illegible] లేకుండా ప్రవేశించుచుండును. కాని ఇక్కడ అప్పుడు యుద్ధేరిన చేష్టలు శృంగారచేష్టలన్నారు. [illegible] ప్రియుడు సామదానభేదోపాయములను అవలంబింపక తప్పదు. ప్రేయసి పాదతాడనంతో [illegible] ప్రఘోషించినా ఇక్కడ శృంగారక్రీడ అయింది. శృంగారాపకారి అయిన వీరరసము శృంగారమువలెనే ప్రధానకంచుకము తొడుగుకొన్నది. అందువలన వీరప్రాధాన్యం అప్రతిక్షేప్యం కాదా? వీరరసానుభవితలు లోకంలో చాలామంది ఉన్నారు. స్వదేశాభిమానంలో మెలగుతున్న ఉదాత్తప్రకృతులందరూ [illegible] భావాలతో పూర్ణముగా వీరాస్వాదము చేస్తున్నారు. [illegible] సాత్వికమైన [illegible] హృదయములోకూడా వెల్లువిరిసిన [illegible] లోకానికి [illegible] సంపాదించుతోంది. ఈ వీరచర్య [illegible] శరీర ప్రతిబింబనము పొందక జీవశక్తికి ఉద్రేకమును సంపాదించుతుంది.

[illegible] వెలువడిన ఉత్సాహశక్తి ఊర్ధ్వకాయములో [illegible] కూడుకొన్న ఉద్గమముపొంది నాడీ సముదాయమును ఒక్కసారి పలకరించి సవ్యశక్తివిలాసముతో మిశ్రితమైన యోగానందమును సంపాదించటానికి సమర్థమైనది వీరరసమె. అవ్యాహత

* సంధ్యాదిగుణానాం సమ్యక్ప్రయోగో నయః ఇంద్రియజయో వినయః. అసంమోహేన అన్వయసయోవస్తు తత్త్వనిశ్చయః మంత్రిదర్శితా హస్త్యశ్వరథపదాతం. లం. అవస్కందయుద్ధాదౌ సామర్థ్యం శక్తిః శత్రువిషయ సంతాపకారిణీప్రసిద్ధిః ప్రతాపః అభిజనధనమంత్రిసంపత్ ప్రభావః.

మైన దీని ప్రాధాన్యం అనుకూలవృత్తితో అందరిలో అనుస్యూతమైంది.

ఔచిత్యపరీక్షరసములలో అత్యవసరమని అనంతవర్గుడు స్వోపజ్ఞతో తన శాసనము చేస్తున్నాడు. ఎంతఉత్తమస్యానివిలాసమైనా ఔచిత్య దారిద్ర్యం కలుసుకొన్నటయితే లశనవిష్టకుసుమశేఖరములో మాదిరిగా చమత్కారము తిరోహితమవుతుంది. "ప్రసన్న మధురగంభీరాహి [illegible]" అనుగుణంగా [illegible] విలసనం పొందాలి. ఔచిత్యము రసోపనిషత్తు. అనౌచిత్యము రసభంగకారణము. ఉత్పాద్యవస్తుకథలో దివ్యౌచిత్యము పనికిరాదు. గ్రంథములో స్త్రీ కార్యమైన వస్తువు ప్రబంధప్రఖ్యాతము కావాలి. నాయకుడు ప్రఖ్యాతోదాత్తుడు కావాలి. ఇట్లాంటి [illegible] సనములో కవిస్యామ్ముగ్ధుడు కాడు. లేకపోతే ఒకమకరందీ వైగ్రఫ్యాలకు [illegible] అని ప్రాచీనులు తెలిపారు.

[illegible] మన గ్రంథాలలో [illegible] మనవి చేశాను. మన అదికావ్యము [illegible] నిబంధనమే "[illegible] భారతాఖ్యమహాభాగవతము వ్యక్తే" అని [illegible] వీరరసమే. ఈ రెండు మహాగ్రంథములను [illegible] దేరిన వాఙ్మయం [illegible] ప్రధానంగా లేకపోలేదు. [illegible] యంలో ఉన్న [illegible] కవిచంద్రములు రాజముఖానుసారంగా కొన్ని కొన్ని గ్రంథాలలో శృంగారానికి ప్రాధాన్యం మాపించినా [illegible] అంతగా గుణోద్భూతం కానందుకు మనం సంతోషించవలసిందే. [illegible] స్వభావంలో మాడుకొన్న [illegible] కవిత్వాలు [illegible] రసనిబంధనం ఉన్న గ్రంథాలలో స్త్రీలను [illegible] నేటికాలపు స్త్రీలు [illegible] వారిని సరసించుతారు కాని వారి [illegible] ఇట్లాంటి [illegible] ఫణితంతో ప్రకాశించిన అవశాల్గు [illegible] లేదు. సంస్కృత కావ్యవాఙ్మయంలో వీరరసప్రధానక కావ్యాల ఎక్కువగా ఉన్న వేమో [illegible]. కాని కావ్యాలలో ప్రధానాంగమయిన వీరరసము [illegible] భావనాపథంలోనే విహరించింది కాని ప్రవర్తనలో [illegible] గ్రహించలేదు. ఆ గ్రంథాల [illegible] తాత్పర్యం కూడా అంతే నేమో అని ఊహా కలుగుతోంది. అకవులు ధన్యులయినారు. వాళ్లి ఉద్దిష్టఫలం వాళ్లకు సిద్ధించింది.

ఆంధ్రగ్రంథాలలో సంగతి మామకుంటే ముందుగా [illegible] యాలలో కూడా వీరసావేదన కలుగుతుంది. "ఈ ప్రబంధంలో వీరరసం ప్రధానప్రతిపాద్యంగా ఉన్నది." అని చెప్పటానికి అర్హములయిన గ్రంథాలు మనకు ఎక్కువగా లేవను కుంటాను. [illegible] సుభిక్షంగా రాజ్యపరిపాలన చేసారు. ప్రజలు సుఖులై శృంగారమతులయినారు. వ్యాపారంతరం లేదు కొట్ట పాలకులు పగటివేళలలో అంతఃపురకార్యాలు లేనప్పుడు భక్తిపరులయినారు. వీరోత్సాహన్ని అంతగా తలచుకోవలసిన అవసరం లేకపోయింది కాబోలు.

పల్నాటి వీరచరిత్రలోని ప్రాభవం పామరులకు అవగాహన కాదని ఎవరూ అనరు. శ్రీనాథుని కలము సర్వతోముఖము. ఒక ముఖముతో శృంగారమును వెలువరించింది. రెండవదానిలోనుండి అభివ్యక్తమయిన వీరరసము మూర్తమై కదుకట్టి వీరచరిత్రలో వీరాసనం వేసుకున్నది. ఏకదేశాస్వాదములో అరితేరిన ఆంధ్రప్రజ వీరరసమునకు వెన్నుచూపించింది అని అనుకొని సింహావలోకనం చేయవలసిందని కోరుతాను. పలనాటిసీమలోని బాలుడు [illegible] గడయినాడు. కొన్యాంపూడిలోని కార్యాగంధము నిత్యనూతనమే. జంగమకథలో కూడా కొన్నాళ్ళ చిన్న పరెడ్డికథ విన్నప్పుడు కన్నెలయినా, చిన్నలయినా "వీరో [illegible]" అని అనిపిస్తుంది. బాపట్ల [illegible] ఆలకించితే గుత్తేతల సిద్ధులూ [illegible] దెబ్బతో ఉత్సాహం పొందవలసిందే. ఏమి! ఇట్లాంటి నిర్గ్రంథా [illegible]! [illegible] ప్రచారములో స్థానం కలిగే ప్రస్తావాలు [illegible] టున్నయ్యా?

[illegible] పరిశోధకులు [illegible] [illegible] టంలో సాపుతున్న [illegible] గ్రంథాన్వేషణలో [illegible] ? అని [illegible] ప్రశ్నించకూడదనుకొంటాను. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]?

[illegible] వాఙ్మయంలోని కొన్ని [illegible] నాటకాలలో [illegible] ఉన్నవని [illegible] లయిన [illegible] ప్రధానంగా "[illegible]" [illegible] ప్రకాశించటం లేదు. [illegible] కాలపరిస్థితులలో [illegible] చేసిన [illegible] చేశాన్ని [illegible] [illegible].

[illegible] ఎంతో ఘోష [illegible] చెప్పవలసివచ్చిన [illegible] వచ్చింది. కొన్ని [illegible] లేదు. వాళ్లి [illegible] వాళ్లు [illegible]. [illegible] పాలలో వీరరసము [illegible] లేదు. [illegible] అవి పులో [illegible] లో కలతపెట్టటం లేదు. అవిన్ని పై [illegible] చాచుకొన్న [illegible] లోకం అస్వాదనలో ఆనందం పొందటానికి [illegible] శక్తి లేకుండా ఉన్నది. ఈ ఆవేశముతో కూడుకొని పర్యవేక్షణము చేస్తూ ఉన్న ఏకాంతులకు ఆవరణ సంగము [illegible] ఆరోగ్యము లేదు. ఆంధ్రలోకములో అంధత్వము లేదు కాని ఆవేశము [illegible] కాలేదు. [illegible] లేని ఆపదను కన్నులలో [illegible] కొనలేదు. కాని లోకము బుభుక్షితమైనది. [illegible] ము కావలయును. పిపాసువు అయినది. వీరరసము కావలయును. మసక కన్నులతో ఉన్నది. వీరాంజనము కావలయును. [illegible] సమగ్రుడయిన కవివరుడు ఇంకనూ [illegible] యలుదేరడా?

కొటుక చీకటితో కలసి హృదయకోశములోని గూఢాంతమై నిశీనమైన ఉత్సాహశక్తిని ఉద్రేకించి ప్రదీపంప జేయగలవారికి, నిర్విఘ్నలోకం సహాయపడక పోయినా వీరరసాధిదేవత మహేంద్రుడు అప్సరఃకన్యకలచేత అకవివీరుని వీరగానమును గానింపజేస్తాడు. అప్పుడు వీరపాత్రలోని అమృతమును అతడే మనలనందరిని త్రావింపచేస్తాడు.

ఆర్యా! నమస్తే.

దక్షిణభారతముపై-తత్రాపి తెనుగు నట్టింట 'ఇంతింతై ఇక నింతయై మరియు దానింతై' విలయతాండవం చేస్తూఉన్న హిందీని ఎదుర్కొని-ప్రచారకుల తేనె పూతలోఉన్న కట్టుచేమను విప్పిచెప్పి మీరు తెనుగునాటి పరువును దక్కించడానికి చేసిన యత్నమునకు చాలాసంతోషం.

మీవలె మనపొరుగు కర్ణాటసాహిత్యపరిషత్తు కూడా హిందీసభ తల్లిప్రేమను కనుక్కొని పూర్తిగా హిందీని బహిష్కరిస్తున్నదని వింటే మీమార్గం అనఘమైనదని తెలుస్తుంది.

ఒక యుగంలో దేశీయులంతా ముగ్ధులై అపమార్గమునకు పోతూఉంటే ఒక అభిజ్ఞ సాహసికుడు చేయవలసినపనిని మీరు చేశారు. మీరు తెచ్చిపెట్టిన ఈసమస్య ప్రత్యాంధ్రుని హృదయాన్ని ఒకతోపు ఊపింది. అనుకూలంగానో-ప్రతికూలంగానో. హిందీని ఉంచవలసినదోటు-నట్టిల్లా-నడిబజారా? అనేప్రశ్న, సద్దన్నా తెనుగువారి నల్లగుండెను పట్టుకొని దిగలాగుతున్నది. సంవత్సరంపైగా సాయించిన మీఢంకా అందరికీ వినిపించింది. ఇక చాలు. ఈయోచనలో ఈచలమును ఇంకొక ఆంధ్రమస్తిష్కపుమరల్చి ప్రబుద్ధాంధ్రను ద్వారా ను ఆహ్వానించండి.

ప్రస్తుతాంధ్రరంగస్థలం చాలా తప్పుదారుల పడిపోయి మిక్కిలి హీనస్థితిలో ఉంది. ఆంధ్రత్వపు జీవనాడి తప్పి, తెనుగునటుల చేతులలో పాయం పెదకి మనరంగస్థలాలను మంచిస్థితికి గెంటుకు రావలసిన బాధ్యత ఆంధ్రప్రబుద్ధులదని యెలుగెత్తి చాటాలి. ఇదివరకు మీరీ సూచన చెయ్యకపోలేదు. కాని హిందీని యెదుర్కొన్నంతపట్టు కనిపించలేదు. ఆనాట్యవిషయం అనుచితంగా దాటి ఎంతో దూరం రాలేక పోయింది.

హిందీని ఎదుర్కొనడం పరముప్రయోజనకమే. ఇది ఒక్క-ఆంధ్రవ్యక్తిత్వమును మాత్రమే నిలుపుతుంది. ఆంధ్రరంగమును బాగుపరచే ఉద్దేశం మాత్రం, అపరిమితప్రయోజనకము-ఆంధ్రసాంస్కృతిక త్తారకమును. కనుక హిందీని అటంకపరచే దీక్షనూ-ప్రయత్నమునూ, తెనుగు నాటకాల దీనస్థితిపై ప్రసరించండి-ప్రసరింపచేయండి. ౧ నాట్యకళ యొక్క పూర్వాపరచరిత్ర ౨ తెనుగురంగాల స్థాపకులు ౩ నానాటికి నాటకగతులు ౪ కంట్రాక్టునాటకాలు ౫ కిరాయినటకులు ౬ ఒన్సువెల్లు ౭ ఆంధ్రసభ్యత ౮ తెనుగుటాకీలు ౯ టాకీలోని టూకీ నటనము ఇట్లాంటివాటిని గురించి ఖచ్చితంగా విమర్శించే వ్యాసాలుకోరి రప్పించి మీరు వ్రాసి ప్రబుద్ధాంధ్రద్వారా తెనుగు రంగాల్ని మరమ్మత్తు చేయండి. ఆంధ్రుల కళాభిరుచి వట్టిపశుప్రవృత్తిఅనే అపకీర్తి తప్పించడానికి మీశక్తిని వినియోగించండి. సుహృద్భావముతో ఈసలహాలను చూచి ఇందులోవి ఏవైనా ఉపాదేయములైతే ఆంధ్రప్రబుద్ధుల కందించండి.

రామచంద్రపురం
౨౯—౭—౩౬

ఇట్లు,
మీ
హనుమదింద్రకంటి

(మామిత్రులు హనుమదింద్రకంటిగారు రాసిన యీలేఖను మేము చాలా సంతోషంతో ప్రకటిస్తున్నాము. ఇందులో, వారు, నాట్యకళకు సంబంధించిన అనేకవిషయాలను తీవ్రచర్చలు జరిపి ఒకదారికి తేవలసిన అవశ్యకాన్ని చాలా స్పష్టంగా నిరూపించారు.

తెనుగుదేశంలో నాటకప్రదర్శనాల ప్రారంభం యివాళా నిన్నాకాదు. నటులు కావలసినంతమంది తయారైనారు. ప్రసిద్ధులున్నూ లక్షలకొద్దీ తయారైనారు. నాటకప్రణేతల సంఖ్యకూడా చాలా యెక్కువగానే ఉన్నది.

మనవారిలో నాటకాభిరుచి, ఒక్కొక్క నటుడు, ఒక్కొక్క నాటకంలో ఒక్కొక్క వేషం వెయ్యడానికి నూరేసిరూపాయలు నిక్కచ్చిగా వసూలు చేసేటంతగానూ, నాటకప్రదర్శనాలు కంట్రాక్టు చేయడానికి సభలు పోటీలుపడే టంతవరకూనూ పెరిగింది.

కాని ఒకరికి కళమీద దృష్టి లేదు. పైగా ఒకరోజుకంటే ఒకరోజు ఉన్న గోష్ఠికూడా చెడిపోతూ ఉన్నది.

ఇవాళ నాటకం చూడడానికి వెళ్ళడం అంటే సంతకి వెళ్ళడం-గోలంగిపాటలూ, గుసగుసలప్రలాపాలూ వినడం-ఇలా ఉన్నది. తెనుగుజాతి యీవిషయంలో యెందుకో అనుభవం చెయ్యడం లేదు. పైన క్కొ దిగజారడం కూడా లేదు. ముక్కుపక్కలకు తూలుతూ సాలో పుల్లో పట్లలు కొడుతూ ఉన్నది.

నాగరికతానికి దక్షిణదేశంలో గల ప్రత్యేకకర్ణాటకకళత్తును పరిమార్చ పొందించిన మహానుభావుడు ఆంధ్రుడు: కాని మన నటులకు కర్ణాటకసంగీతం అంటే అన్నిద్వేషం కంటేనూ ఎక్కువ ద్వేషం. పోనీ అంటే హిందూస్థానీకత్తు వారికి కొరికబట్టేదు. అసలు ద్రావిడభాషాసముదాయానికే విశేషించి అంతమైన ఆంధ్రభాషకూ హిందూస్థానీసంగీతానికీ కలవని సంబంధం కూడా జ్ఞానమే లేదు మనవారికి పైగా, ఏసంకరరాగాలో తియ్యడమో గాని మన నటులలో అనేకులకు అక్షరజ్ఞానం కూడా పూర్తిగా లేదు.

నాటకప్రణేతల సంగతి చూదాం మంచి ఇంకను తగినట్టుగానే ఉన్నది. ఇప్పుడు ప్రసిద్ధులైనవారే అనేక నాటకాల కర్తలకు శాస్త్రజ్ఞానం లేదు. శ్రుతిపాండిత్యమేనా లేదు. లోకానుభవం అసలే లేదు. దీనికతోడు మన నటులు ఆనాటకాలను ఇష్టం వచ్చినట్లూ మార్చివేస్తారు. వచనంతీసేసి పద్యాలు, పద్యాలనుపీకివేసి పాటలు. ఆపాటలేనా బొంబాయినుంచో కలకత్తానుంచో డిల్లీనుంచో దిగుమతిఅయిన చౌకరకాలకు అనుకరణాలు. పైగా కథాసరణినే మార్చవెయ్యడం. రెండుమూడు నాటకాలలోనుంచి ముక్కలు తీసి అతకడం. కొత్త భాగాలు చేర్చడం.

ఈ నాటకప్రణేతలకూ, యీనటులకూ తగినట్టు ద్రష్టలు. అంతమంది ద్రష్టలూ సంగీతంకోసం వెదుకుతూన్నారందామా, వారిలో నూటికి తొంభైతొమ్మండుగురు పేరుపొందిన గాయకులు వచ్చి ఉచితంగా పాటకచేరీ చేస్తూన్నారంటే ఆవేపుకే చూడరు, కవిత్వంకోసమూ, భావాల కోసమూ వెదుకుతున్నారందామా;

అవిషయాలే వారడిగారు. పోనీ, కథకోసం చూడుతున్నా రందామా. వారిలో ఆ స్పష్టే కనపడదు. కాని నాటకశాల నిండిపోతుంది. కంట్రాక్టరు ఖజానాపెట్టె నిండుతుంది. "నాకోసం యెంతమంది వచ్చారో" అని నటునకు గర్వం మొదలౌతుంది.

ఈ నాటకప్రదర్శనాలవల్ల, చివరకి, కిల్లీదుకాణదారులకుగూడా లాభం వస్తూ ఉన్నది: నాటకకళకు ఏమీ పుష్టి లేదు.

సినిమా చూసినా, పేపరు చూసినా మన చిత్రకళకు గూడా నాటకశాలలో అధోమార్గమే కనబడుతూ ఉన్నది.

ఈ సంస్థలు, శాస్త్రప్రబుద్ధు లైన హనుమదింద్రకంటి గారివంటి యువకులకు—ఆధునికాంధ్రవాఙ్మయనిర్మాతలలో మంచి భవిష్యత్తు కలవారికి ఆవేదన కలగటంలో ఆశ్చర్యం లేదు.

అయితే ప్రబుద్ధాంధ్రకు ఈసంగతి తెలవకపోలేదు. ఈసంకల్పమూ, యీప్రయత్నమూ కూడా లేకపోలేదు. హనుమదింద్రకంటిగారు కూడా ఈవిషయం స్మరిస్తున్నారు. కాని వారు అప్పట్లో ఇలాగ ప్రచారం చెయ్యలేరు.

౧౯౩౪ వ సంవత్సరం ప్రబుద్ధ సంచికలో గిడుగు మల్లి ... యా ... ఏ గారి "ఆంధ్రులు—నాట్యకళ" అనే వ్యాసం ప్రకటిస్తూ మేము, ఈవిషయంలో చర్చలకు ప్రారంభం చేశాము. దానిమీద మా మిత్రులు కొందరు మంచి వ్యాసాలు రాశారు. ఏ గారు రెండు మూడు వ్యాసాలు, చాలా విలువగలవి రాశారు. అంతే.

ఇప్పుడు మరెవ్వరూ ఆవిషయం కలగచేసుకోలేదు. కాని ఏడెనిమిదుగురు మిత్రులు మాత్రం మాకు యీవిషయం సూచిస్తూ వచ్చారు.

సరే.

ఇప్పటి కేమీ మించిపోలేదు.

మా మిత్రులు హనుమదింద్రకంటిగారి సూచన ననుసరించి మేము ప్రస్తుతం నాట్యకళకు సంబంధించిన చర్చలకు మళ్లీ ప్రారంభోత్సవం చేస్తున్నాము. నటులకు సంబంధించిన సకలవిషయాలలోనూ, నాటకాలకు సంబంధించిన అన్ని అంగాలలోనూ, సద్విమర్శనలను కోరుతున్నాము. ఒక్కొక్క నాటకాన్ని గురించి, ఒక్కొక్క నటుణ్ణి గురించీ వ్యక్తిద్వేషం లేకుండా బాహ్యంగా విమర్శించి రాయబడ్డ వ్యాసాలను అన్నిటినీ ప్రకటిస్తాము.

ఆంధ్రనాటకరంగాన్ని శోభావంతంగా చెయ్యాలని హనుమదింద్రకంటిగారి సంకల్పం. అవశ్యభూతంగా కూడా చెయ్యాలని మా పూనిక.

నాటకాలతోపాటు టాకీఫిల్ములనుగురించి కూడా మనం చాలా పనిచెయ్యవలసి ఉన్నది. తెనుగులో టాకీ వ్యవహారం అంటే డైరక్టర్లకు ఏమీ నిగహా లేకుండా ఉన్నది. నటులకు అప్పుడే తల బిరుసు కట్టిపోయింది. కాని దేశీయులు తెనుగుటాకీలు చూడడానికి విరగబడుతున్నారు. కారణం తమకు తెలిసిన భాషలో టాకీలు రావడమే. చివరకి తెనుగుటాకీల గతి పసిపిల్లలతో ఫిల్ముతీసేటంతవరకూ వెళ్లిపోయింది. రాష్ట్రేతరులైన అన్యభాషలవారు మన డబ్బు దోచుకోడానికి ఏవుపాయాన్నైనా అంగీకరించి సిద్ధపడతారు. ఇవతల మరో వృత్తులలో చెలామణీ కాలేక వారి నాశ్రయించుకుని ఎంగిలి మెతుకులతో తృప్తిపడేవారు మనలో చాలామంది కనబడుతున్నారు. మనం యీదుస్థితిని వదలించుకోవాలి. హనుమదింద్రకంటిగారు కూడా యీవిషయం ఉద్దేశించే వున్నారు.

చాలా సంతోషం.

ఈచర్చలకు సంబంధించినవాటిలో విషయపూర్ణమైన ఒక్కొక్క వ్యాసానికి మేము అయిదేసి రూపాయల పారితోషికం యిస్తాము. వ్యాసంలో భాష, శైలి, హేతువిన్యాసం, నిర్వహణం ఇలాంటివన్నీ సరిగా ఉండాలి.

జ్ఞాపిక —

ఈసలహా యిస్తూ, మా మిత్రులు హనుమదింద్రకంటిగారు, హిందీని గురించిన ప్రాతికూల్యం యిక కట్టిపెట్టవలసిందని మాకు సూచన చేశారు. కృతజ్ఞులము.

కాని వీలులేదు.

అది కట్టిపెట్టడానికి యింకా సమయం రాలేదు. కాంగ్రెస్సును మధ్యపెట్టి, హిందూదేశభాషలను చంపివేసి, వాటిస్థానే తమ భాషను ప్రతిష్ఠించాలని తీవ్రప్రయత్నాలు చేస్తూ వున్న హిందూస్థానీల కింకా మనవారు గుణపాఠం నేర్పడం లేదు. ఈమధ్య కాంగ్రెస్సు అధ్యక్షునితో కలిపి ముగ్గురు హిందూస్థానీలు వచ్చి ఇక్కడి పరప్రత్యయనేయబుద్ధులను పురెక్కించి వెళ్లారు. వారు మన విప్రులకు కూడా యెసగొల్పుతూ మాట్లాడారు.

అయితే: ఇక యెంతో కాలం అక్కరలేదు. గుంటూరు వగైరాలలో యువకులు హిందీని పూర్తిగా యెదిరిస్తున్నారు. కాంగ్రెస్సు ఉత్తరహిందూస్థానానికే ప్రాముఖ్యం యిస్తూ యెంతసేపూ అక్కడే మునుగుతూ ఉన్నది. కనక విత్తతృష్ణులైన దాక్షిణాత్యప్రముఖులు హిందూస్థానీల మాయావాగురులలో యిరుక్కుపోతున్నారు: గాని సోషలిజాన్ని ప్రేమించే యువకులకు ప్రపంచం అంతటితోనూ సంబంధం ఉన్నది కనక—ఉండితీరాలి కనక వారు హిందీ నిరుపయోగితనూ, దురాక్రమణాన్నీ పూర్తిగా గుర్తించగలిగారు.

ఏదియేమయినా, ప్రబుద్ధాంధ్ర, యిప్పట్లో హిందీప్రాతికూల్యం విడిచిపెట్టలేదు.

సంపాదకుడు)

నాళం కృష్ణారావుగారివి రు.అ.

తేనెచినుకులు ౦ ౮

సాలతరగలు ౦ ౮

గోరుముద్దలు ౦ ౪

మాగపెతరకలు ౦ ౫

పెన్నబుడగలు ౦ ౬

గోగీతము ౦ ౨

పైడిలేడి ౦ ౨

ముద్దు ౧ ౪

రావుసాహెబు గిడుగు రామమూర్తి పంతులుగారివి

వ్యాససంగ్రహం ౧ ౭

గద్యచింతామణి ౧ ౮

బాలకవిశరణ్యము ౧ ౮

వ్యాసావళి ౧ ౧

ఆంధ్రకవి[illegible] భాషాభేదములు ౧ ౧

వ్యాసకుటీరంవారివి

జన్మభూమి నాటిక ౦ ౪

ప్రేమాంజలి—పంచమదంపతులచరిత్రం ౫

శుభోదయము ౦ ౩

శ్రీ వివేకానందసందేశము ౦ ౨

సుగుణాకరము ౦ ౧౪

తూలిక ౦ ౧౧

ఆత్మజ్యోతి ౦ ౮

సంధ్య ౦ ౬

ఉన్నవ లక్ష్మీనారాయణగారివి

మాలపల్లి ౩ ౦

నాయకురాలు ౧ ౧

సంగీత[illegible] ౦ ౧

సోది ౦ ౧

భావతరంగాలు ౦ ౧

హరిజన నాటకము ౦ ౧

వజ్ఝల వేంకటేశ్వరకవిగారివి

నాకాథంగము ౦ ౧౨

గోల్కొండ పత్రికవారివి

గోల్కొండకవుల సంచిక ౨ ౦

ఉచ్ఛలవిషాదము ౧ ౧౨

రెడ్డికులనిర్ణయచంద్రిక ౧ ౪

సంఘోద్ధరణము ౧ ౬

కర్నూలు రాజవంశావళి ౦ ౨

రఘునాథ్ ౦ ౧ ౬

ప్రజాపుష్పమాలవారివి

చాకిరేవు ౧ ౮

బాష్పబిందువు ౧ ౮

మారేమండ రామారావుగారివి

భారతీయవిద్యాచరిత్రము ౧ ౧౨

శ్రీమధ్వాచార్యులవారి చరిత్ర ౧ ౧

భావరాజు వేంకటకృష్ణారావుగారివి

విదేశయాత్రికులు—ప్రాచీనాంధ్రదేశము ౧ ౪

ప్రాచీనాంధ్రనౌకాజీవనచారిత్రం ౧ ౧

కవితా సమితివారివి

వైతాళి—వార్షికసంచిక ౧

[illegible] నాటకం [illegible]

[illegible] కావ్యాలు ౦ ౮

[illegible] ౪

స్థానాపతి రుక్మిణమ్మగారివి

పూలవాన—[illegible] కావ్యాలు ౦ ౪

కంద్రికంటి హనుమచ్ఛాస్త్రిగారివి

వ్యాసావళి ౧ ౪

తెనుగు [illegible] పాటలు—పద్యాలు ౦ ౨

కూచి నరసింహంగారివి

ఆత్మసంయమము—[illegible] ౬

[illegible] ౩

నడింపల్లి వేంకటహనుమంతరావుగారివి

సాహసిక—[illegible] ౧ ౧

సహదేవ సూర్యప్రకాశరావుగారివి

[illegible] ౧ ౧౨

[illegible] ౦ ౧౨

కో. స్వర్ణవల్లిగారివి

వినోదకల్పము ౧ ౪

ఆంధ్రరత్నగ్రంథమాలవారివి

సుందర ౧ ౦

మద్దులపల్లి సుబ్రహ్మణ్యశాస్త్రిగారివి

చతుర్దశమనుచరిత్ర ౧ ౮

సుభాషితములు ౧ ౧

పార్నంది రామశాస్త్రిగారివి

శ్రీమహాభారత విమర్శ ౦ ౮

రాయసం శేషగిరిరావుగారివి

కొత్తనమూనా (నాటకం) ౧ ౧౨

రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారివి

నాటకోపన్యాసములు ౧ ౧౨

సాహితీ సమితివారివి

సఖి. మొదటిసంపుటం. నాలుగు సంచికలు. కాలికోబయిండు ౩ ౧౨

డా. [illegible]కోపాచార్యులుగారివి

[illegible] (వెల్సు వద్దు హిస్టరీ) ౩ ౧

[illegible]జీవనము ౦ ౧౧

మొసలికంటి సంజీవరావుగారివి

[illegible] ౧ ౧౨

[illegible] ౧ ౧౨

[illegible] ౧ ౫

[illegible] నరసింహారావుగారివి

[illegible] ౧ ౧

సేనూ మాకోరం ౧ ౪

చక్రరేఖ ౧ ౦

[illegible] ౧ ౮

[illegible] లక్ష్మీనరసింహంగారివి

[illegible] ౧ ౪

[illegible] నాగేశ్వరరావుగారివి

ఆంధ్రమహాసామ్రాజ్యము (సాగా) ౧ ౪

Age of Mahabharata 1 0

చి[illegible] సత్యనారాయణగారివి

[illegible] ౮

[illegible] ౧ ౮

చక్రపాణి ౧ ౭

గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారివి

[illegible] ౧ ౧

[illegible] ౧ ౪

[illegible] ౧ ౪

సంపూర్ణస్వరాజ్యము ౧ ౪

శ్రీరామచరిత్ర ౧ ౮

ప్రపంచచరిత్ర (గ్రీసు)

౧ మొదలు ౭ భాగాలు భాగం ౧కి ౦ ౮

వేదాల తిరువెంగళాచార్యులుగారివి

ఆంధ్రకావ్యాలంకార సూత్రవృత్తి ౧ ౪

నాలుగవ భాగము	హాజరు	లేదు
Neglected Emperorpoet	0	8
Spiritual Swadesi	1	0
Age ef Vemana	0	6

మార్కండేయభవనం వారివి

సచ్చిదానందం (యునివర్సిటీ పోటీకి వెళ్లిన నవల)	౧	౧
కథాకావ్యము (పద్యాలు)	౦	౧౨
కథాకావ్యము (వచనం)	౦	౧౨

వెంపటి సత్యనారాయణగారివి

అక్బరు సార్వభౌముడు	౦	౮

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారివి

వీరపూజ — చరిత్ర	౦	౧౨
రక్షాబంధనము — డిటెక్టివ్ నవల	౧	౧
శ్మశానవాటిక — డిటెక్టివ్ నవల	౦	౧౨
మిథునానురాగము — చారిత్రక నవల	౧	౦
అనాథబాలిక — సాంసారిక నవల	౦	౬
వారకాంత — నాటకము	౦	౧౨
విజయనగరరాజుల కథలు	౦	౩
చిత్తూరురాజులకథలు	౦	౪
ఢిల్లీచక్రవర్తులకథలు	౦	౪
గోల్కొండనవాబులకథలు	౦	౨
శృంఖలలు — విమర్శగ్రంథము	౧	౧౨

డా. చిలుకూరి నారాయణరావుగారివి

ఆస్ట్రేలియాదేశపు విద్యావిధానము	౧	౧
ప్రాచీన విద్యాపీఠము	౧	౪
అలం — లేక మొండశిఖండి — నాటకము	౧	౪
సంస్కృతలోకోక్తులు	౧	౦
అశ్వత్థామ — అచ్చి — ౨ నాటకాలు	౦	౧౨
అశోకుని ధర్మశాసనములు	౨	౦
ఉమార్ ఖయ్యామ్ — రుబాయిత్	౦	౮
ఉపనిషత్తులు	౦	౬

చింతా దీక్షితులుగారివి

శబరి — క్రొత్తనాటకము	౧	౧
ఏకాదశి — ౧౧ చిన్నకథలు	౦	౧౨
పరిణామవాదము — తన్ని దర్శనములు	౧	౧౨

పురాణం సూరిశాస్త్రిగారివి

నాట్యోత్పలము	౧	౧
నాట్యాశోకము	౧	౦
విమర్శక పారిజాతము	౧	౦
ఆంధ్రనాటకసంస్కరణము	౦	౪

నోరి నరసింహశాస్త్రిగారివి

సీతమాలిక	౦	౧౨
సోమనాథ విజయము	౦	౧౨
భాగవతావతరణము	౦	౮

జనమంచి వేంకటరామయ్యగారివి

నవకుసుమాంజలి — ఖండకావ్యసంపుటి	౧	౪
మాలతీమాధవము — నాటకము	౧	౧౨
రాజశేఖరనివిద్ధసాలభంజిక నాటకము	౦	౪

శ్రీపాద కామేశ్వరరావుగారివి

చంద్రగుప్త	నాటకము	౧	౪
భారతరమణి	డిటో	౧	౦
రాణాప్రతాపసింహ	డిటో	౧	౪
శివాజీశీలము	డిటో	౧	౦
లీలావతీసులోచనలు	డిటో	౧	౦
బిల్వమంగళ	డిటో	౧	౦
శ్రీమాధవాచార్యవిద్యారణ్య		౧	౧
చిత్ర[illegible]	డిటో	౧	౦
ఒకపెగ్గు	డిటో	౧	౦
పునర్వివాహము	డిటో	౧	౦
తగినశాస్తి	డిటో	౧	౦
సంభాజీనిర్యాణము	డిటో	౧	౦
కళాపాహూళ్	డిటో	౧	౦
సాహిత్యమీమాంసవిమర్శగ్రంథము		౧	౮
నాటకవిమర్శ	డిటో	౨	౧
కో[illegible]	ప్రహసనము	౧	౪
పిసినిగొట్టు	డిటో	౦	౪
నగవ్యాసమాహాత్మ్యము — ప్రహసనము		౦	౧౨

జయంతిపురం జమీందారుగారివి

భారతదేశపుఱైళ్లు	౦	౧

మల్లంపల్లి సోమశేఖరశర్మగారివి

అమరావతీస్తూపము	౧	౧౨

విశ్వనాథ సత్యనారాయణగారివి

వేనరాజు	౧	౦
అనార్కలీ	౧	౦
కిన్నెరసానిపాటలు	౧	౦
ఆంధ్రప్రశస్తి	౧	౦
ఏకవీర	౧	౦

సీరము సుభద్రయాంబగారివి

సుకుచీవిజయము	౧	౮

మండపాక పార్వతీశ్వరశాస్త్రిగారివి

పాలవెల్లి	౦	౮
తేనెపట్టు	౦	౮
ఉదంకుడు	౦	౧౨
విరిసెజ్జ	౦	౮

పూలతోటగ్రంథమాలవారివి

వేయిస్తంభాలగుడి శాసనము	౨	౦
మల్లికార్జునరావు. సాంఘికనవల	౦	౧౦

దిగవల్లి వేంకటశివరావుగారివి

ఇంగ్లీషు తెనుగు పారిభాషికనిఘంటువు	౨	౮
ఆధునిక దేశస్వరాజ్యం (సాదాప్రతి)	౦	౮
[illegible]నిలయోద్యమము	౧	౦
భారతదేశసంగతులు	౦	౨

బసవరాజు అప్పారావుగారివి

గేయములు	౦	౮

విజ్ఞానచంద్రికామండలివారివి

లక్ష్మణరాయవ్యాసావళి ౧ భాగము	౨	౦
వృక్షశాస్త్రము	౨	౪
సాంతాళభైరవి	౧	౪
రాయమారుయుద్ధం	౧	౪

కందుకూరి వీరేశలింగంపంతులుగారివి

స్వీయచరిత్ర ౨వ భాగము	౧	౧౦
అమెరికాసంయుక్తరాష్ట్రములు	౧	౮
[illegible]	౧	౧౪
దక్షిణాఫ్రికా	౨	౧
హిందూమహాయుగము	౧	౪
హైందవ ప్రసిద్ధుల జీవితములు	౧	౪
[illegible]ప్రహసనము	౧	౦

గుడిపాటి వేంకటాచలంగారివి

మాకిద్దరు ఇల్లాకాలింది	౦	౧౨
ఓడలశిక్షణ	౦	౮

మారేపల్లి రామచంద్రశాస్త్రిగారివి

తెనుగుతోబుట్టువులు	౦	౮
బిల్హణీయం	౦	౮
పారిజాతాపహరణం	౦	౮
కవిగారి మనుగడ (జ. సుబ్బారావు	౦	౮
కథారత్నాకరం గారు)	౦	౧౦

విశ్వసాహిత్యమాలవారివి

లియోటాల్స్టాయి	౦	౩
క్రైస్తవప్రభుత్వనిర్మాణచరిత్ర	౦	౮

నరహరిశెట్టి వెంకటరత్నంగారివి

ఆంధ్రహాస్యరసము ౧ ౮

మంగిపూడి వేంకటశర్మగారివి

మద్దుకత ౦ ౮
నిరుద్ధభారతము ౧ ౬
బాలవితంతువిలాపము ౧ ౬
భీష్మునిచరిత్ర ౦ ౧౨
సాధుసంజీవనము ౦ ౮
కోయిల పాటలు ౦ ౬
వీరమతి నాటకం ౦ ౧౨
సహకారవిజయం ౦ ౧౨

పెనుమర్తి వేంకటరత్నంగారివి

రత్నాకరము (ఖండకావ్యాలు) ౧ ౮

త్రిపురనేని రామస్వామి చౌదరిగారివి

సూతపురాణము ద్వితీయాశ్వాసము ౧ ౦
సూతపురాణము చతుర్థాశ్వాసము ౧ ౦
కురుక్షేత్రసంగ్రామము ౧ ౦
శంబుకవధ (ఉత్తరరామచరిత్ర) ౦ ౧౨
కుప్పుసామి శతకము ౦ ౨
వివాహవిధి ౦ ౧

అండ్ర శేషగిరిరావుగారివి

కేయూరబాహుచరిత్రము వచనము ౦ ౮

బొడ్డు బాపిరాజుగారివి

విపంచి (ఖండకావ్య సంపుటి) ౦ ౪

వివేకవర్ధనీ గ్రంథమాలవారివి

మధుమురళి (ఉమర్ ఖయ్యాం) ౦ ౧౨
అంపశయ్య (నాటకము) ౧ ౦
పాండవాంకురము (నాటకము) ౧ ౧

టేకుమళ్ళ అచ్యుతరావుగారివి

విజయనగరసామ్రాజ్యమందలి
ఆంధ్రవాఙ్మయ చరిత్రము ౨ ౦

వేటూరి ప్రభాకరశాస్త్రిగారివి

ప్రతిమా నాటకము ౧ ౦
భగవదజ్జుకము ౦ ౬
కడుపుతీపు ౦ ౪
కపోతకథ ౦ ౪
మానాన్నకే ముచ్చట ౦ ౪
విశ్వాసము ౦ ౧
మత్తవిలాసము ౦ ౧
చిన్ననాటి చేష్టలు ౦ ౧

కర్లపాలెం కృష్ణారావుగారివి

వివేకానంద నాటకము ౦ ౧౨
మల్లెపూలు ౦ ౧౨
వ్యాసమంజరి ౦ ౧౨
ఆంధ్రదేశము మొదటిభాగం ౦ ౧౨
ఆంధ్రదేశము రెండవభాగము ౦ ౧౨
(యూనివర్సిటీ పోటీకి వెళ్ళినవనల)

బరంపురం కళాప్రచారక సమితివారివి

సంజయరాయభారము ౧ ౦
శ్రీకృష్ణరాయభారము ౧ ౦
సంజయశ్రీకృష్ణరాయభారాల ఏకీయింపు ౨ ౦
కర్ణ చరిత్ర ౦ ౧౦
కోటీశ్వరనయ ౦ ౮
శ్రీకృష్ణుడు ౦ ౧౧
కారవాకి, అశోకుని వితంతు
వివాహము ౧ ౦
జానకీ పరిణయము ౦ ౮
నారదమహర్షి చరిత్ర ౦ ౮

మధిర సుబ్బన్నదీక్షితకవిగారివి

కాశీమజిలీకథలు

మొదటి భాగము ౧ ౮
రెండవ భాగము ౧ ౮
మూడవ భాగము ౧ ౧౨
నాల్గవ భాగము ౧ ౧౨
అయిదవ భాగము ౧ ౮
ఆరవ భాగము ౧ ౧౨
ఏడవ భాగము ౧ ౧౨
ఎనిమిదవ భాగము ౧ ౧౨
తొమ్మిదవ భాగము ౧ ౧౨
పదవ భాగము ౧ ౧౨
పదకొండవ భాగము ౧ ౧౨
పండ్రెండవ భాగము ౧ ౧౨
అనుబంధము ౦ ౧౨

ఆర్యపుస్తకాలయము వారివి

సీతాదేవి వనవాసము ౦ ౧౨
తుకారాము చరిత్ర ౦ ౧౦
విదుషీమణులు ౦ ౧౨
సావిత్రీదేవి ౦ ౧౨
సతీదేవి ౦ ౧౨

భమిడిపాటి కామేశ్వరరావుగారివి

అప్పను ౧ ౮
కాలక్షేపము ౦ ౮
అప్పుడు ౦ ౮
నిజం ౦ ౮

వడ్డాది సుబ్బారాయుడు గారివి

వసురాయచాటు ప్రబంధము రేపరు ౧ ౮
కాలికోబయండు ౨ ౧
అభిజ్ఞాన శాకుంతలము ౧ ౧
వేణీసంహారము ౧ ౧
మల్లికామారుత ప్రకరణము ౧ ౧౦
ప్రబోధచంద్రోదయ నాటకము ౦ ౧౨
చండకౌశిక నాటకము ౧ ౧౦
విక్రమోర్వశీయ నాటకము ౧ ౮
సూక్తివసు ప్రకాశకము ౦ ౧౨
కుందమాల ౦ ౧౨
ఆర్తరక్షామణిశతకము ౦ ౪
సుగుణ ప్రదర్శకము ౧ ౪
భక్తచింతామణి పాకెట్టు ప్రతి ౦ ౫
కాలికో ప్రతి ౦ ౮
భగవత్త్రీరత్నములు ౧ ౧
నందనందన శతకము ౦ ౨
విశ్వరూప నృసింహ స్తవద్వయము ౦ ౨
దైవభక్త్యుపన్యాసము ౦ ౩
ఆంధ్రమేఘ సందేశము ౦ ౮
సూర్యశతకము ౦ ౮
భామినీ విలాసము ౦ ౧౦
సతీస్మృతి ౦ ౪
సుతస్మృతి ౦ ౪
గౌతమీ మహాజల మహిమానువర్ణనం ౦ ౨
సుమనో మనోజ్ఞము 3 భాగాలు ౧ ౦
గ్రామ్య పదప్రయోగము అణానర

చిలుకూరి వీరభద్రరావుగారివి

శ్రీనాథకవి ౨ ౦
అళియ రామరాయలు ౧ ౮
తిమ్మరుసు మంత్రి ౧ ౦
ఆంధ్రుల చరిత్ర 3 వ భాగం ౨ ౦

భాషామణీ పత్రికవారివి

అపోహావేశము నాటకము ౦ ౧౨
జ్యోతిషశాస్త్రము—జాతకభాగము ౦ ౮
శాపము (నవల ౧వ భాగము) ౦ ౧౨

మావద్ద నవీనకవుల గ్రంథాలన్నీ దొరకును. రూపాయకు తక్కువ ఖరీదు పుస్తకాలు వి. పి. గా పంపము. పోస్టుఖర్చులు కొనువారే భరించాలి.

సంపాదకుని కల కూడా కథే

కొల్లూరు ధర్మారావుకవిగారు

శర్మ కేమీ తోచలేదు. నెలాఖరు నాలుగురోజులుంది. ప్రెస్సుకి ఆహారమేదో రేపుదయం యివ్వకపోతే నాలుగోతారీఖునాటికి పత్రిక ప్రచురణ కాదు. వారపత్రికతో సాగలేక మాసపత్రిక పెట్టినా, వ్యాసాలకోసం— మేలైన సరుకుకోసం— తడుముకోటం తప్పింది కాదు.

మేడమీద గదిలో కూర్చున్నాడు. టేబిలుమీద హరికేనులాంతరు తెగింటలాగు వెలుగుతూంది. టేబిలునిండా కట్టలకొద్దీ వ్యాసాలు పడివున్నాయి. కుర్చీలో కూర్చుని ఒకొక్కటే తీసి చదవటం ఆరంభించేడు. ఎందరికలాల్లోనుంచో ప్రవహించిన యీసాహిత్యగంగలో తను ఒడ్డునకూచుని, 'ఇది, మంచి, ఇదిచెడ్డ—' అని ఎంపికను చేస్తూ ఎప్పటికి తెముల్చగలడు? మంచివని యెంచినవన్నీ ఆమూలాగ్రం చదవటమూ, ఎడ్రసు రావుమ్ముకుని స్వేచ్ఛగా దిద్దుబాట్లు చేస్తూ, వేరే ఫైలుబుక్కులో పెడుతున్నాడు. రాత్రి పదిగంటలైంది. పుష్ప చెక్కల్లో మరియెంపుడు దొరకలేదు. ఫైలుబుక్కులోచేరినవన్నీ అచ్చులోకి లెఖ్ఖచూచుకుంటే ఇంకా ఓ ఫారం చాలిందికాదు!

శర్మకి కీచుదరేషా లాభలేదు! ఇహనేంచెయ్యడు? కొందరు వ్యాసకర్తలు వినయపూర్వకంగాను లంచంపూర్వకంగాను ఉత్తరాలువ్రాస్తూపంపిన వ్యాసమేదైనా వేసేస్తేనో!

"మహాశయా!

తామీవ్యాసమును వెంటనే ప్రచురించి ఆసంచిక నాపేరిసంవత్సరచందాకు వి. పి. చేయ ప్రార్థన". ఇత్యాది—
ఛీ! తనగౌరవం నిలుస్తుందా, అలాగైతే? అది సాధ్యంకాదు. ఏదేనా కథ తనే వ్రాసి ఆఖాళీ నింపితే అందంగావుంటుంది.

గోడనున్న గడియారం పదిన్నర కొట్టింది. శర్మ కుర్చీలోచేరబడి ఆలోచనలో పడ్డాడు ప్లాటుకోసం. నిశీథాన్ని ఆవరించివున్న నిశ్శబ్దం స్వాగతీకృతమౌతూంది గడియారపు టిక్కుటిక్కుతో. ఉండుండి సిద్ధపోసనున్న నక్క ఆకాశంలో మబ్బులకేసి చూసి మొరుగుతూంది. మైలున్నర దూరంనుంచి వస్తూన్న యేదో గుర్రపు రైలు ధ్వనిపంలాగ శబ్దిస్తూంది ఆ నిశ్శబ్దంలో...... మొగలు సామ్రాజ్యంమీద తిరుగుబాటుచేసిన శివాజీకాలం తనకథకు నిర్ణయించుకుని, కథానాయికకోసం మెదడులోని గదులపెట్టెలన్నీ సవరిస్తూ నిమీలితలోచనుడయేడు శర్మ. చిన్ని నిద్రమబ్బు క్రమ్మింది.

*　　*　　*　　*

దడదడ పిడుగులపాటులాగా వీధి తలుపు పెద్దగా బాదేస్తున్నారు. వెళ్ళి తలుపు తీసేసరికి పోలీసు ఇనస్పెక్టరు శర్మని "గుడ్ మార్నింగ్" అన్నాడు. 'దయచేయండి' అని మేడమీదకు శర్మ దారతీసేడు. ఇనస్పెక్టరెందుకొచ్చేడు చెప్మా. క్రిందటి నెలలో తన డిటెక్టివు కథ చూసి విస్మయుడై వుంటాడు. బహుశా నూపరంటు తనకి సీ. ఐ. డీ. ఉద్యోగం యివ్వదలిచినట్టుంది. అసలే కవి, అందుపైని సంపాదకుడు! తనకీ తన కలానికీ ప్రపంచంలో లొంగనిదేముంది? లోకాన్ని అరడౌన్సు సిరాతో యేడ్పించగలడు, నవ్వించగలడు; సృష్టించగలడు, సంహరించగలడు; సర్వసాక్షిగా పరికించగలడు. తనని గౌరవించటం లోకానికే గౌరవం!

టేబిలువద్ద తన యెదటి కుర్చీలో ఇనస్పెక్టరు చతికిలబడి ఒక విషపునవ్వు నవ్వుతూ జేబులోంచి పచ్చకాగితం తీసేడు. శర్మ అది అందిపుచ్చుకుని చూసుకున్నాడు. హాశ్చర్యం! రాజద్రోహానికి తనమీద వారంటు! శర్మ మొహాన్ని కత్తివేస్తే నెత్తురు లేదు. తను రాజద్రోహం చేసేడా? రామచంద్ర! తనేపాటివాడనీ! సూర్యాస్తమయ మెరగని విశ్వసామ్రాజ్యంమీద తాను సెడవనా? కథలు రాసుకుని కాలక్షేపం చేస్తూన్న పరమాణువు హిమశిఖరిమీద ఖావేషియా! తనేం చేసేడు, యేం చెయ్యగలడూ? ఇంతకూ, రాజకీయాల్లో తనెప్పుడూ కలగజేసుకోలేదే? ఖద్దరేసుకున్నాడూ— దానికేం! అది వేసుకోకుంటే తన చందాదార్లల్లో సగం తగ్గిపోతారు గనక. అంతే, మరి రాజద్రోహం యెక్కడా?

"ఎడిటర్ సాబ్! పోదాం రండి." అని వికటపునవ్వు నవ్వుతూ అన్నాడు తనువు దాల్చిన శాసన స్వరూపం.

మరిగడువులేదు. అతని వెంట పోవలసిందే. టేబిలు మీదివీ, డ్రాయర్లలోవీ ఒక గంపెడు చెత్త పోగుచేసి జేబులు నింపుకున్నాడు ఇనస్పెక్టరు. కొన్ని పుస్తకాలూ, ఉత్తరాలూ కూడా సంగ్రహించేడు. ఇద్దరూ మేడమెట్లు దిగిపోయేరు. శర్మకుటుంబం (ఒక భార్యా, ఇద్దరు బిడ్డలూ) పుట్టింట ఉండిపోడాన్ని, చక్కని నవల ధోరణిలో అతను వీడ్కోలు చెప్పడానికైనా అవకాశం లేకపోయింది. ఇనస్పెక్టరే యింటికి తాళం వేసి జట్కా యెక్కమన్నాడు.

మర్నాడు శర్మ "దేశసేవకోసాన్ని" జైలు కెళ్ళినట్టు పట్నం అంతా కొండపొడుంగా వార్త అల్లుకుంది. పేరు ప్రఖ్యాతుల్లేని శర్మ హెడ్ లైన్సులో తలకాయల్లాంటి అక్షరాల్తో అన్ని పత్రికల్లోనూ కనిపించేడు. కొన్ని కిట్టని పత్రికలితణ్ణి కుట్రదారుడనీ, దేశద్రోహి అనీ, సంపాదకీయంలో గట్టిగా నిందించేయి. శర్మని యెన్నడూ ఎరగనివాళ్ళు కొందరు ఇతని జీవితసంగ్రహం పేపర్లలో చిత్రంగట్టి ప్రకటించేరు. "శర్మ అలా గున్నాడని అనుకుంటూన్నారు కొంతమంది; అబ్బో, ఉద్దండపిండం" అని అతని పేరన్నదూ వినని తగుమనుషులు సిటీక్లబ్బుల్లో చెప్పుకోడం ఆరంభించేరు. "నేనూ శర్మా క్లాసుమేట్సమేనండీ, నాకు చెప్తారేమిటి అతనిసంగతి? ఎప్పుడో ఉబుకుతాడని నేను మొదట్నుంచీ అనుకుంటూనే వున్నా" నని ఒక ప్రాక్టీసులేని ప్లీడరూ (శర్మపత్రికకి చందాయేనా యిచ్చివుండడతడు)—ఇలాగ శర్మ కీర్తి కాంతులొక్కసారిగా విరజిమ్ముకుపోయేయి నాలుగుదెసలా! అది కారణంగా, శర్మ తాలూకు పబ్లిషరు ఆఫీసు మీద ప్రజలంతా విరగబడిపోయేరు కాపీలకోసాన్ని. ఏమిటి చెప్మా ఇతనురాసిన రాజద్రోహం! ఈ వెంటనే సంపాదిం

చుకోకపోతే, ఉన్నప్రతులేవో ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటారు!'' సంపాదకీయములేనా సంగ్రహించాలని, ప్రజలంతా పాతకాపీలు సైతం కొనుక్కుపోయేరు.

నాలుగు రోజులనాడు మేజిస్ట్రేటుకచేరీ కాంపౌండంతటా ప్రజలు నిండిపోయేరు. ఆవేళ శర్మగారి కేసు విచారణ. ఇద్దరు పోలీసువాళ్ళు శర్మనితోడ్కొని వచ్చి బోనులో ప్రక్కగా నిలబెట్టేరు. అతని ముఖం కొంచెం వాడుపడినా వచ్చి [illegible] దాన్ని త్యాగమూర్తియొక్క తేజం ప్రస్ఫురింపజేస్తూంది. కటకటాలుకట్టిన అరుగుమీద న్యాయమూర్తి మహోగ్రదృష్టితో యేదో పరీక్షిస్తున్నాడు. అతని పాదసన్నిధినే [illegible] గుమస్తా నిల్చుని [illegible] పెట్టుకుని [illegible] నిరీక్షిస్తున్నాడు. కోర్టు వారి కార్యాలయ [illegible] నిండా పని వున్నట్టుంది. కొందరు [illegible] చట్టాన్యాయవాదులంతా పుస్తకాలు కాగితాల దస్తరాలతో [illegible] [illegible] కొందరు [illegible] గా చేతులందిచ్చి, వాటిని కనుబొమ్మలతో [illegible].

[illegible] గాదాయిలైన [illegible] ప్రభుత్వపక్షపు వకీలు లేచి, శర్మ [illegible] యితడు కేవలం రాజద్రోహమైన సూత్రాలు పన్నేవాడనీ, ప్రజాస్వామ్యములో ప్రభుత్వోద్యోగులను [illegible] దానికి [illegible] కథలు వ్రాసినాడనీ, ప్రకటించినాడని, [illegible] దేడు పుస్తకాలేవో కోర్టువారి దాఖలు చేసేసి, "కోర్టువారు [illegible] లైతే, ఇతడు పరోక్షంగా రాజద్రోహానికి సహాయపడినమే కాదు, కేవలం [illegible] ఒక ఉద్రేకాన్ని [illegible] స్ఫూర్తితో వున్నది ప్రకృస్త" అంటూ అతను [illegible]. మేజిస్ట్రేటు ఆ ఉత్తరం పుచ్చుగుని ముద్దాయికి చదివి వినిపించేడు:—

"—స్టోర్సు కంపెనీవారు [illegible] తూటాలూ తయారుచేసి సప్లైచేస్తారు—వారి యేజెంటు [illegible]. మన [illegible]—"

అంతకాగితము మీరాగా [illegible] యీ అక్షరాలు కనుపిస్తున్నాయి. తక్కిన కాగితమంతటా సిరా ఒలికిపోయి నల్లని మరక తేరపడింది.

శర్మ తరఫున వాదించడానికి ఫీజు [illegible] ఒక [illegible] వకీలు సిద్ధపడి [illegible] చేసేడు:—

"కోర్టువారు ఇతను రాసిన కథలన్నీ చిత్తగించవచ్చు. అవి [illegible] రంజకంగా వుండే ధోరణిలో హాస్యరసంగా వ్రాసినవని చదివితే తెలుస్తుంది. ఇప్పుడు [illegible] ఉద్యోగులు [illegible], [illegible] కార్మికులు అందరినీ [illegible] గా చూపడం, [illegible] గారి కుమారుడు అసలు వివాహానికే అంగీకరించక [illegible], [illegible] లోకరీతిని పోతూవుంటాయి, ఇతని కథలు. [illegible] వచ్చిన అమ్మురుపోవడానికి కర్తవ్యమైనవే కాని [illegible]. [illegible] ద్రోహపు అంతఃకరణ వున్నదనటం అజ్ఞానజన్యం."

అని లెక్చరుకొట్టి తన తరఫున సాక్ష్యం కోసం ఒక ఉద్యోగం చూపేటందుకు మేజిస్ట్రేటుగారి అబ్బాయిని పరీక్షచెయ్యమనికోరేడు. మేజిస్ట్రేటు కేమీ అర్థంకాలేదు. తనకుమారుడు కోర్టుహాలుపల సిగరెట్టుకాలుస్తూ దూరంగా నుంచున్నాడు. అప్పుడతణ్ణి పిలిపించి బోనెక్కించేరు. గవర్నమెంటు వకీలు క్రాసుచేస్తానన్నాడు.

"మీరు మేజిస్ట్రేటుగారి అబ్బాయిగా?"

"ఔను"

"[illegible]"

"[illegible]."

"ఈ [illegible] దని—శర్మని—మీ రెఱుగుదురా?"

"తెలుసు"

"ఎట్లాగ!"

"నాకు వేటయందు చాలా సరదా. నాన్నగారే నాకొక రైఫిల్ కొని యిచ్చేరు. ఒకసారి యీ శర్మగారి పేపర్లో—"స్టోర్సు" కంపెనీవారి ప్రకటన, రేటూ, [illegible] వుండి, యీయన [illegible] [illegible] తెలియ [illegible]. [illegible] [illegible] యీయన [illegible] [illegible]."

"[illegible]?"

"[illegible], [illegible] నాన్నగారి [illegible] జవాబు [illegible]. [illegible]."

[illegible] చూసేసరికి, మేజిస్ట్రేటు [illegible] యింది. [illegible] వారికి [illegible] [illegible] వచ్చింది!

[illegible] శర్మను విముక్తులచేసేరు. [illegible] వెలపలికి వచ్చేసరికి "[illegible] గారికి [illegible]" [illegible] లేచింది. [illegible], [illegible] [illegible] ఇద్దరు మనుష్యులు [illegible] గా [illegible] [illegible] యెత్తి [illegible] నిలబెట్టుకుంటా మన!

※ ※ ※ ※

ఇంటికి [illegible] కుర్చీలో [illegible] శర్మ ముచ్చెమటలూ పోసిపోయి [illegible] న్నాడు. [illegible] నిద్రిస్తూన్న అతని భార్య [illegible] గదిలో ప్రవేశించి, "[illegible]?" అని [illegible]. [illegible] శర్మ "[illegible]!" అన్నాడు. టేబిలుమీద వున్న [illegible], శర్మ [illegible] [illegible] తో అదుకూ వుం డుతూ వుంది.

"[illegible], [illegible] తన్నేసేనెప్పటి? ఏంచేస్తున్నారూ?"

"కథ వ్రాదామని ఆలోచిస్తున్నానే"

"బాగుంది. [illegible] తెలిపితెచ్చుకోండి. [illegible] యెక్కడుంచేరు, యీ [illegible] వెలిగించాలి"

శర్మ భార్య [illegible] [illegible] కళ్లు నులుముకుంటూ, "యేమే, యీలాగ మొదటిపేజీలో కథ చూద్దాం" అంటూ టేబిలుమీద క్లిప్పుతో వున్న కాగితా లందుకుంది.

"ఇదేమిటండీ, బుడ్డిదు సిరా యింకుమీద తన్నేసేరు; యేం రాసేరో ఒక్కాక్షరం కనపడ్లేదు."

"నిజం? నాకదే కలొచ్చింది సుమీ."

"దుష్టకల కాదుగద!"

"జైల్లోపడి దేశభక్తులైరేమోను."

"పోన్లెండి. మీ కుతూహలం కలలోనైనా తీరిందే."

"కలల్లోనూ కథల్లోనూ తీరడాని కేముందీ!"

"చివరకి కథ వ్రాయడం మానుకుని కలలుగంటున్నారా!"

"అదే—తెల్లవారేసరికి రాయాలి. యేం రాయనా అని చూస్తున్నాను—అప్పుడే ఒంటిగంటైంది."

"కష్టపడి కనుక్కున్న కల [illegible] యివ్వడమేం? అదే మార్చుని రాసేసి పడుకోండి."

"[illegible]—[illegible]మంత్రి—[illegible]!"

తెలుగుడ్రిల్లు*

టేకుమళ్ళ కామేశ్వరరావు బి. ఏ. బి. ఎల్.

'తెలుగుడ్రిల్లు' అను పేరుగల పుస్తకం క్రీ. శ. ౧౮౩౯ లో ప్రకటించబడింది—అంటే ఇప్పటికి సుమారు నూరుసంవత్సరాలక్రిందట అచ్చయిందన్నమాట. ఇది [illegible] పుటల పుస్తకం. [illegible] కాగితాలు. [illegible] బైండు. ఈపుస్తకం [illegible] పుటలుగల సంచికలుగా [illegible] ప్రకటింపబడింది. తర్వాత ఆసంచికలన్నీ [illegible] బైండు చెయ్యబడ్డాయి. [illegible] ఈపుస్తకం [illegible], [illegible]. ఆకాలంలో అచ్చైన [illegible] పుస్తకాలు ఎక్కువ ఖరీదుగా వుండేవి.

'తెలుగుడ్రిల్లు' రాజమహేంద్రవరం కాపురస్థులైన [illegible] ఎర్రా సీతారామయ్యగారిదగ్గర వుండేది. [illegible] శాస్త్రిగారు దాన్ని [illegible] తీసుకువచ్చారు. శ్రీ శాస్త్రిగారివద్దనుంచి నేను తీసుకుని దానిలోని సంగతులు తెలియచేస్తున్నాను.

'తెలుగుడ్రిల్లు' రచించినాయన పేరు అయ్యన్న. అయ్యన్న తనయింటిపేరు పుస్తకంలో యెక్కడా చెప్పలేదు. కాని అయ్యన్న వంశంవారే సీతారామయ్యగారు. అంచేత అయ్యన్న యింటిపేరు ఎర్రావారన్నమాట. ఇతను [illegible] తెలగావాడులాగున్నాడు.

అయ్యన్న సైనికోద్యోగి. బిరుదులతో కూడా అతని పూర్తిపేరు సుబేదారు మేజరుసర్దార్ బహదూర్ అయ్యన్న.

'తెలుగుడ్రిల్లు'ను అయ్యన్న రచించడానికి కారణమేమిటంటే 'దొడ్డబారైన పటాలముల తర్జుమా' (పుట i) అవసరమొచ్చింది. అంటే, అప్పటివరకూ అమలులో వున్న సైనిక పద్ధతులు మార్చివెయ్యబడి కొత్తపద్ధతులు యేర్పరచబడ్డాయి. ఆపద్ధతులు సైనికులకందరికీ తెలియచెయ్యవలసివుంది. ఈకొత్తచట్టం మొదట హిందూస్థానీలోకి అనువదించబడింది ఈ 'యిందుస్థానీశబ్దములు తెలగాలకు ప్రకటముగా గోచరము కావు' (పు. ౮.) ఈవిషయం తెలుసుకొని మేజర్ జాన్ కిల్వీలాండు ఆజ్ఞప్రకారం యెడ్వర్డు క్లాటన్ బక్లీదొర ౮-౩-౧౮౩౬ నాడు అయ్యన్నను పిలిచి డ్రిల్లును తెలుగులోకి అనువదించవలసిందని ఆనతిచ్చాడు. అంచేత అయ్యన్న హిందూస్థానీ అనువాదాన్ని తీసుకొని 'యిందూస్థానీశబ్దాలను ఆంధ్రభాషను నిర్మించాను'. కాని అయ్యన్న [illegible] 'యింగిలీషు శబ్దములకు హిందుస్థానీశబ్దములను కల్పన చేసినాను' అన్నాడు. (పు. ౮.) దీని అర్థమేమిటంటే, [illegible] పారిభాషికపదాలన్నీ యింగ్లీషులో వున్నాయి. వాటిలో కొన్నిటికి హిందూస్థానీమాటలు కల్పించాడన్నమాట. [illegible] గాని ఈపుస్తకం యింగ్లీషులోంచి తెనుగుచేశాడని [illegible] కాదు. ఇంగ్లీషు పారిభాషికపదాలకు [illegible] కూడా రాశాడు.

[illegible] అతని యొక్క రాతలో [illegible] అయ్యన్న యీపుస్తకరచనలో [illegible] వుంటూనే ఈ [illegible] తెలుగు[illegible]యిలా—యీ [illegible] తీసుకోవలసిన సమయం—యీ [illegible] ప్రయోగించబడ్డాయి.' ఈమోస్తరుగా యెంతో కష్టపడి అయ్యన్న యీ [illegible] డ్రిల్లును రాశాడు.

ఈపుస్తకం ప్రత్యేకంగా [illegible] సైన్యంలోని తెలుగుసిపాయిల కోసం రాయబడింది. [illegible] కారణం గ్రంథకర్త యిలా చెబుతున్నాడు. 'యింగిలీషువారి యొక్క శబ్దములు కొన్నికొన్ని బోధపడక పోయినందువల్ల [illegible] ఆటంకం చేస్తూవుంటారు [illegible] అంటూవుంటారు. అందును గురించి కొన్ని [illegible] మనుష్యుల హృదయమందు [illegible] చేతను యింగిలీషువారి యొక్క శబ్దములకు [illegible] సాధ్యమైన [illegible] కల్పన చేసి యెయొక్కదానికి [illegible] పడి [illegible] మిక్కిలి సులభమైనది. మనస్సులో యిదన్నీ [illegible] యేమిటంటే. [illegible] అభ్యాసము యీ [illegible] మిక్కిలి [illegible] చేత నడువబడిగా యెల్లప్పుడు సిపాయీలు [illegible] తమకు అలవాటైనంటి భాషలో నిర్మించనైనది' (పు ౭.) 'నడువబడిగా యెల్లప్పుడును సిపాయిలు తమకు అలవాటైనంటి భాషలో' అంటే అర్థమేమిటంటే, సిపాయిలు అలవాటు ప్రకారం యింగ్లీషుమాటలను వుచ్చరించే వుచ్చారణలోనే యీపుస్తకంలో యింగ్లీషుమాట[illegible]

---

* ఈవ్యాసం ౧౯౩౮ లో రచింపబడింది—టే. కా.

లు రాయబడ్డాయి. అంతకంటే వేరుగా రాస్తే యీయింగ్లీషుముక్కలు సైనికులకు బోధపడవు. ఉదా:—'క్విక్ మార్చ్' అనడానికి 'కుయికుమార్చు' అనీ, 'పికెట్' అనడానికి 'పిక్కెటు' అనీ, 'సెంటర్'ను సంతర్ అనీ. ఈమోస్తరుగా అనేక ఇంగ్లీషుమాటలు రాయబడ్డాయి.

తెలుగుడ్రిల్లు వ్యావహారిక భాషలో వుంది. ఆ కాలంలో యే వచన పుస్తకమయినా వ్యావహారికంలో వుండేది. ఈమధ్య యాభై, అరవై యేళ్లనుంచే పామరుల పుస్తకాలూ, రైల్వే పుస్తకాలూ కూడా కృతకగ్రాంధికంలో వుంటున్నాయి. మళ్ళీ యిటీవల నాలుగైదేళ్లనుంచి రైల్వేపుస్తకాలలో కూడా కొంత వ్యావహారికం కనపడుతూంది. అంటే సామాన్యజనులలో కూడా వ్యావహారికం మళ్ళీ ప్రవేశిస్తూందన్నమాట.

తెలుగుడ్రిల్లు వ్యావహారికంలో వుందన్నాను. అయ్యేను గ్రాహ్యేతరమైనా చాలాకష్టపడి వ్యావహారికంలో రాశాడు. అప్పటికీ అలవాటుప్రకారం కొన్నికొన్ని గ్రామ్యపదాలు పడ్డాయి. ఈ గ్రామ్యపదాలు వాడడం తప్పని చెప్పక తప్పదు. ఎందుచేతంటే గ్రంథరచనకు అర్హమైన భాష ఒక్క శిష్టులభాషే. తక్కినవి అనర్హమైనవి.

ఈ పుస్తకంలో సైనిక శిక్షణా, యుద్ధం చేసే పద్ధతులూ మొదలైనవి రాయబడ్డాయి. అసలు ఈపుస్తకమొక శాస్త్రం. అంచేత దీంట్లో వచ్చిన మాటలే వస్తూవుంటాయి. శబ్దజాలం విశేషం వుండదు. పుస్తకం కూడా ఇంగ్లీషుమాటలే. ఎందుచేతంటే సైనికపర భాష చాలామట్టుకు ఇంగ్లీషే. ఈపుస్తకంలో అనేక హిందూస్తానీ మాటలుకూడా వున్నాయి. దానికి కారణాలు: ఈపుస్తకం హిందూస్తానీనుంచి అనువదించడం. ఆ కాలపు సైనికుల భాషలో హిందూస్తానీ ముక్కలెక్కువ వుండడం, గ్రంథకర్త ఇంగ్లీషు ముక్కలకి హిందూస్తానీ ముక్కలు నిర్మిస్తానని అనడం.

తెలుగుడ్రిల్లులో రెండే విరామచిహ్నాలు కనపడుతున్నాయి: పెద్ద అడ్డగీత, చుక్క. చుక్క సాధారణంగా వాక్యం కొసను వుంటుంది; ఎప్పుడేనా వాక్యమధ్య కూడా వుంటుంది. అడ్డగీత వాక్యమధ్యను అక్కడక్కడ వాడబడుతుంది. వాక్యాంతాన్ని ఏదో ఒక గుర్తుపెట్టాలనే నియమం లేదు. కొటేషనుచిహ్నాలు వేరే యేవిధమైన గుర్తులూ లేవు.

పుస్తకం చివర ఇంగ్లీషుమాటలకు తెలుగుఅర్థాలపట్టిక. పట్టయు సూచిక వున్నాయి.

ఈ తెలుగు డ్రిల్లు ఇప్పుడు మనకు ఆ కాలంలోని తెలుగు తెలుసుకోడానికి ఉపయోగపడుతుంది. సైనికశిక్షణలో అప్పటికీ ఇప్పటికీ వుండే భేదాలుకూడా దీనినుంచి తెలుసుకోవచ్చు.

ఈ 'తెలుగు డ్రిల్లు' పుస్తకమైతే తెలుగులోకానికి తెలియదు. ఈ గ్రంథంయొక్క ప్రతి మరొకటి ఎక్కడావున్నట్టు కనపడదు. ఆంధ్రవాఙ్మయసూచికలో ఈపుస్తకం పేరులేదు. అలాంటప్పుడు 'తెలుగు డ్రిల్లు' ఒక్క ఎర్రా సీతారామయ్యగారి దగ్గిరవుండడం ఆంధ్రదేశానికి లాభంకాదు. వాఙ్మయపరిశోధకుల కందరికీలాభకరంగా వుండాలంటే అది గౌతమీగ్రంథాలయంలో వుండాలి. కనక శ్రీ సీతారామయ్యగారు ఈపుస్తకాన్ని గౌతమీగ్రంథాలయంలో జాగ్రత్తపెట్టి ఆంధ్రవాఙ్మయానికి లాభం చేస్తారని నమ్ముతున్నాను. ఈ పుస్తకం పోయిందంటే పోడమే కనక దీనికి ప్రతులు దీయించి జాగ్రత్తపెట్టవలసిన అవసరం కూడా ఎంతేనా వుంది.

'తెలుగు డ్రిల్లు'లోని కొన్ని భాగాలు శైలి తెలియడం కోసమని పొందుపరుస్తున్నాను.

హాల్టు——నిలుచు విడీ

జమానులు విడిగా యెప్పుడు వుంటారో అప్పుడు పదిఅంగుళాల అడుగు పుచ్చుకోవలెను కాని కలిసి యెప్పుడువుంటారో అప్పుడు యేయొక్కజమాను దెసయొక్క కాలును రెండోవానియొక్క కాలు దాకావేసి వుంచవలెను——యెప్పుడెప్పుడు యెక్కడైనా భూమి యెత్తుపల్లంవుంటే మోకాలు సందేహములేకుండా వంచవలెను——అక్కడ పడూతుంది.

౧౪ మార్చు.

౧౫ డబుల్ మార్చి

యేమంటే సరిగా అడుగు.

యీఅడుగు యొక్క పొడుగు ముప్పయి అంగుళాలది వున్నది. వక మినీటులో నూటయాభై అడుగులు పుచ్చుకోవలెను——తలమీదను వుంచవలెను——మరిన్ని రెండుభుజములు చిన్నగా——మోకాలు కొంచెము వంచవలెను——కాలుయొక్క పాదమును భూమిమీద సాపుగా వుంచవలెను. దేహము కొంచెము ముందరకు వొంగవలెను. మరిన్ని రెండుచేతులు తొడతో సరిగా వొరిగి వుండవలెను——మిక్కిలి వుపాయు కావలెను. మొదటిఅడుగు సరిగా ముప్పయి అంగుళాలది కావలెను——శరీరముయొక్క బరువు పాదాలయందు వుంచవలెను. వకటి మార్చుయొక్క ఆజ్ఞ విన్నట్టాయినా యెల్లప్పుడు శ్లోటైముతో నడవవలెను——కుయికుటైముతో కాని లేకా డబుల్ మార్చుతో కాని వెళ్లవలసినట్టాయనా——కుయికుమార్చు లేకా డబల్ మార్చుయొక్క ఆజ్ఞ నిండుగా దొరకును.

క్లోస్ ఆర్డర్.

యిప్పుడు జమానులను వక్కర్యాంకులో కలిపి నిలువబెట్టవలెను——మరిన్ని వైపులయందు వక సిపాయి జమానువుంచవలెను——యిప్పుడు కొత్తజమానును వకని తోవకను కలిశి వుండేలాగున నేర్పించవలెను——యేయొక్క జమాను యెప్పుడు సరిగా వరుసలో నిలుచుంటాడో అప్పుడు తనయొక్క కుడిలేక యెడమచేతియొక్క జమానుయేలాగునంటే విపులుతాకును——మోచేతితో మోచెయ్యి తగిలివుండవలెను కాని మోచెయ్యి తనయొక్క పక్కతో తగిలివుండవలెను——చేతియొక్క వేళ్లు చిన్నగా బొటనవ్రేలు రెండో వేలితో కలిశివుండవలెను——మనికట్టు కొద్దిగా బైటికి తిరిగి వుండేలాగు అరచేయి పక్కమాంసము శరాయియొక్క కుట్టుకు కొద్దిగా వెనక వుంచవలెను——మరిన్ని జాగ్రత చెయ్యవలశినది యేమంటే——జమానులు వకరితో వకరు మిక్కిలి దగ్గిర కాకూడదు."

వ్యాఖ్యానములు

మళ్లీ రెడ్డిగారా?

ఆంధ్రయూనివర్సిటీ సెనేటు సభ్యులలో కొందరు, కాళీపడిన వైస్ ఛాన్సెలరుపదవికి, కట్టమంచి రామలింగారెడ్డిగారిని పిలుస్తున్నారనీ, రెడ్డిగారు ఉన్ముఖులై ఉన్నారనీ గాలికబురు.

ఒక విధంగా చూస్తే యిది చాలా ధర్మంగానే ఉన్నది.

ఏమంటే?

రెడ్డిగారి పాండిత్యం యోగ్యతాపత్రాలకు అతీత మయినది.

మైసూరి విద్యాశాఖలో పెద్ద ఉద్యోగాలు నిర్వహించి ఉన్నారు కనక వారి శక్తిసామర్థ్యాలను పరిశోధన చెయ్యవలసిన అవసరం యేమీ లేదు.

పైగా, వారు, చాలా కాలం, ఈఆంధ్రయూనివర్సిటీలోనే— వైస్‌ఛాన్సెలరుగానే పని చేసి ఉండడంవల్ల, ఇప్పుడు వారిని పిలుస్తూ ఉన్న సెనేటుసభ్యులలో కొందరికి, రెడ్డిగారిలో, యీపదవి నిర్వహించడానికి తగిన విశిష్టత కనపడి ఉండవచ్చు.

కాని— రెడ్డిగారి వైస్‌ఛాన్సెలరుజీవితం ఆకొద్దిమందికి మాత్రమే తెలిసినది కాదు.

అది ఒకొక్కప్పుడు కొండ లెక్కినది. నిజమే: కాని ఒకొక్కప్పుడు లోయలలోకి దిగినది.

అది మొదట్నుంచి చివరదాకా పడిదుడుకులతో నిండి పోయి ఉన్నది.

నిజం చెప్పవలసివస్తే వారి హయాములోనే— వారి హయాము వల్లనే ఆంధ్రయూనివర్సిటీ, ఆంధ్రజాతిని ఛిన్నాభిన్నాలు చేసివేసింది.

మరిన్ని, వారి హయాములోనే ఆంధ్రయూనివర్సిటీకే చెంద వలసిన— కోరి వచ్చిన దివాన్ లక్ష్మీనారాయణగారి భూరివిరాళం వెనక్కిపోయింది.

రెడ్డిగారి స్కీములే కొన్ని యిప్పుడు ఫలోన్ముఖా లయి ఉన్నాయంటే కావచ్చు: కాని మళ్లీ వారిని తీసుకురావడానికి అది సరియైన కారణం కాదు. ఏమంటే? అధికారి మారిన ప్రతీసందర్భంలోనూ ఇది ఎంతో కొంత ఉండనే ఉంటుంది.

ఆదికాలంలో, రెడ్డిగారు ఆంధ్రయూనివర్సిటీని విడిచిపెట్టడానికి బల మైన కారణం యేర్పడలేదు.

విడిచిపెడుతూ, వారు, అందుకు కల్పించిన కారణం సరియైనది కానే కాదు.

అదే సరి అయినది యి ఉంటే, కాంగ్రెస్సువారు మళ్లీ కౌన్సిళ్లలో ప్రవేశిస్తున్నా మని భేరీ మోయించేదాకా రెడ్డిగారిని పద్మప్రభాసలో ఏకాంతవాసం చెయ్యనిచ్చి ఉండకేపోవును.

అసలు, ఏదో ఒక సంస్థను— ఒక ఉద్యమాన్ని అంటిపెట్టుకుని ఉండి పరమావధిని చేర్చే లక్షణాలు వారిలో కనపడవు.

మైసూరి విద్యాశాఖను విడిచిపెట్టినప్పుడు కూడా వారు ఇందుకు ఉదాహరణంగానే ప్రవర్తించారు.

ఇంతెందుకూ?

మైసూరిలో పెద్ద పదవులు అనుభవించిన వారు— మంత్రాంగం నిర్వహించా లన్న ఉబలాటంతో కాంగ్రెస్సులో చేరిన వారు— ఒకప్పుడు చాలా పెద్ద దనే చెప్పదగినంత కాలం, పదమూడు జిల్లాలకు ఏకైకసంస్థ అయిన ఆంధ్రయూనివర్సిటీకి వైస్‌ఛాన్సెలరుగానే ఉండిన వారు ఒక చిన్న జిల్లాబోర్డు అధ్యక్షతకు చేతులు చాపేరంటే చెప్పవలసిన దేమి ఉన్నదీ?

పాండిత్యాన్ని గట్రీ, శక్తిసామర్థ్యాలను గట్రీ మాట్లాడవలసివస్తే రెడ్డిగారు, అసెంబ్లీ యెన్నికలలో పోటీచెయ్యతగ్గవారు. కాని మంత్రిపదవి వారిని మద్రాసుకౌన్సిలుకేసి లాగివేసింది. ఇప్పుడు వారు దానికి తగిన సరంజాం అంతా చేసుకుంటున్నారు. కాంగ్రెస్సు "సగ్ధాపురుషు"లకు లొంగిపోయి మంత్రిపదవీ స్వీకారానికి తల ఊపడమే వస్తే రెడ్డిగారు తప్పకుండా మంత్రే అవుతారు. ఏమీ, ఎవరికీ సందేహంలేదు: కాని యిలాంటి స్థితిలో, వారు ఇదంతా కాదని మళ్లీ వైస్‌ఛాన్సెలరుపదవికి సిద్ధపడితే ఇక చెప్పడానికిన్నీ ఏమి ఉంటుందీ?

ఇది యిలా ఉండగా:

ఆంధ్రయూనివర్సిటీ యిప్పుడు చాలా బీదస్థితిలో ఉన్నది.

అది మనజాతికి తగినంత మేలుకువ కలిగించాలంటే మొదట ధనం పుష్కలంగా ఉండాలి.

తెనుగువారిలో పెద్దపెద్ద విరాళా లివ్వతగినవారెవరూ కనపడడం లేదు.

నచ్చచెప్పి దొరతనంవారి దగ్గరనుంచే పెద్దపెద్ద గ్రాంటులు కొట్టుకురావాలి గాని మరో దారి లేదు.

ఇంతే కాక:

విశాఖపట్నం మెడికల్‌కాలేజీడిగ్రీలను ఇతరయూనివర్సిటీలవారెవరూ అంగీకరించడం లేదు. అకళాశాలకు పరపతి కలిగించాలంటే, అది కూడా దొరతనంవారి తోడ్పాటు లేనిదే నెరవేరదు.

అనేక కారణాలవల్ల దొరతనంమీద ప్రాతికూల్యం వహించి ఉన్న రామలింగారెడ్డిగారిని వైస్‌ఛాన్సెలరుగా తెచ్చుకుంటే యీ పనులు సానుకూలపడతాయా?

ఆంధ్రయూనివర్సిటీ ఏర్పడ్డ తరవాత మనకు చెప్పుకోతగిన ఫల మేదీ కలగకపోయినా, మనవారిలో అనేకులకు సెనేటు, సిండికేటు వ్యవహారాలలో మంచి అనుభవం యేర్పడ్డది. వారిలో అనేకులు ఉన్నతాశయాలు కలవారున్నారు. జాతికి నవీనవిజ్ఞానం కలిగించే స్కీములు ఆలోచించి, వాటిని విద్యావిధానంలో ప్రవేశపెట్టించడానికి దృఢనిశ్చయు లైనవారు కూడా కొందరున్నారు. ఇప్పటి

కుష్కు—రాజకీయాల్లో రెడ్డిగారికి తీవ్రప్రాతికూల్యం వహించినవారు కూడా కొందరున్నారు. మొత్తంమీద, ఇప్పటి, ఇకముందటి సెనేటుసిండికేటుసభ్యులు మునపటిలాగే వాక్స్వాతంత్ర్యంకల్ల సులభంగా లొంగిపోయే స్థితిలో ఉండరు. నిజానికి, రెడ్డిగారు మంచి పిమర్శనులే. మంచి వక్తలే. అయితే కాంగ్రెసువంటి ప్రజాసంస్థలలోనూ, శాసనసభలవంటి ప్రభుత్వసంస్థలలోనూ ఒక పక్షాన్ని సమర్థిస్తూ ఒక పక్షంమీద వాదించగలరే గాని, రెడ్డిగారు, అన్ని పక్షాలకూ, అన్ని వర్గాలకూ అతీతులై ఉండి, అందరినీ ఒక్క తాటిమీదకి తెచ్చి, అందరి దీక్షలనూ ఏకముఖంచేసి, అందరి శక్తులనూ కేంద్రీకరించి ఒక ప్రయోజనం సాధించగలుగుతారని చెప్పడానికి వారి గత—దీర్ఘ జీవితంలో స్ఫుటమైన సన్ని వేశాలేమీ కనపడవు. లేవున్ను.

యూనివర్సిటీవంటి పెద్ద సంస్థలో చెప్పుకోతగ్గ ఫలితాలు కలిగించాలంటే, అది, రోజుల్లో సాధ్యపడేది కాదు. ఎన్నికలు వచ్చిన ప్రతిసందర్భంలోనూ కొత్త వైస్‌ఛాన్సెలరును తీసుకువచ్చి కూచోపెడితే, ఆపెద్దమనిషి యెంత సమర్థుడయినా ఏమీ చెయ్యలేడు. అంచేత, సెనేటు సభ్యులు, ఇప్పుడు "మళ్లీఒక ఛాన్సు ఇచ్చి చూద్దా"మని కాలం విలువ తెలుసుకోకుండా పరీక్షలు చేస్తూ కూచోడానికి వల్లకాదు.

ఇదివరకే జరగవలసిన పనీ, కలగవలసిన ఫలితాలూ పూర్తిగా నిలిచిపోయి ఉన్నాయి.

రెడ్డిగారి యెడల ప్రబలవిశ్వాసం కలిగి ఉన్న సెనేటుసభ్యులు రెడ్డిగారిని ఆహ్వానిస్తూ ఉన్న సెనేటుసభ్యులు—రెడ్డిగారిని బలపరచతలచి ఉన్న సెనేటుసభ్యులు ఈసంగతులు ఏమేనా యోచించారా!

"హిందీమహాజనులు"ట

పదహారేళ్ల వయస్సు రాని తెనుగువారిని హిందీపరీక్షలకు రానీయకూడదంటూ, ఓరుగంటి వేంకటకృష్ణయ్య బి. ఏ. బి. ఎల్ గారు నెల్లూరుమండలద్వితీయహిందీమహాజనసభలో ఒక ప్రస్తావం ప్రతిపాదించారు.

ఆసందర్భంలో వారిలా ప్రసంగించారు.

"౧౬ ఏండ్లలోపల బాలురు ఇంగ్లీషుపరీక్షలకు హాజరగుట లేదా? బి. ఏ. బి. ఎల్ ను చదివినంత మాత్రమున తీర్మానము ఉపపాదించినవారు ఆంధ్రమున సంస్కృతమున పాండిత్యము సంపాదించలేదా! పదహారు ఏండ్లకు లోపల నేహిందీపరీక్షకును హాజరు కాగూడదని యేల అనగా మొదట ఆంగ్లభాషను చదివి, తరవాత తెలుగు చదివి వారి పాండిత్యము అందరకిని తెల్లముగానే యున్నది. మేము ఇంగ్లీషువలన పుట్టి వానిని పొందినవారము కావుననే ఈ తీర్మానము పెట్టవలసివచ్చినది. మాతృభాష నేర్వక మునుపే ఆంగ్లభాష నేర్పినను, హిందీ నేర్పినను తెలుగుబాలురకు కలుగు హాని ఒకటియే. ఇంగ్లీషు ప్రత్యక్షశత్రు వయిన, హిందీ ప్రచ్ఛన్నముగ పనిచేయుచున్నది.........ఆంధ్రరాష్ట్రము సాధించుకొనలేక పోయితిమి. తెలుగుసంగీతము చేతులారా రూపుమాపితిమి. కొనకు తెనుగు (నాట్య) కళాపరిషత్తులో హిందీనాటకము ఆడితిమి. ఈ వ్యామోహములో మనము ఏమి చేయుదుము? కనుక మాభయము అకారణము కాదు. బాలురకు పదునారేండ్లలోపున ఆంధ్రాభిమానము కొంతేని కుదురుకొనునని మా ఆశ"

వేంకట కృష్ణయ్యగారి ప్రయత్నం నిష్ఫలం అయిపోయింది.

ఇరవై అయిదుగురు మాత్రమే వారి ప్రస్తావాన్ని బలపరచగా ముప్ఫయిమందికి పైగా దాన్నెదిర్చారు.

ప్రస్తావం ఓడిపోయింది.

సహజమే.

"నేను" "నాది" అనే భావాలున్నవారికి ఇంత వివరంగా చెప్పనక్కరలేదు. అవి లేనివారికి ఇంతకాదెంత చెప్పినా లాభం ఉండదు.

అసలు, వేంకటకృష్ణయ్యగారు ఇంత మొగమోటపడకుండా ఉండలేకపోయారు. ఏమంటే? హిందీవిషయంలో పదహారేళ్లు హద్దనగా యేమిటి? పదహారేళ్లవరకే కాదు యాభైయేళ్లు దాటినా ఆత్మగౌరవజ్ఞానమేనా లేనివారే మనలో ఎక్కువ. వేంకటకృష్ణయ్యగారు, వారంతా హిందీ నేర్చుకోడానికి అంగీకరిస్తారా?

తన మాతృభాషను సగమంతవరకూ నేర్చుకోని ఆంధ్రుడు మరే భాషా నేర్చుకోగూడదు. ఇప్పుడు మన విద్యావిధానం దీనికి తల్లకిందులుగా లేదా అంటే పోరాడదాము గాండి. ఇంగ్లీషు తప్పించడానికి బదులు హిందీని గూడా మన పిల్లలకు నూరిపోయడం చాలా అవివేకం.

తన భాష రాని తెనుగువాడు సామాన్యభాషతో నిర్వహించవలసిన ఘనకార్యాలేమిటి?

ఇది దక్షిణభారతహిందీప్రచారసభవారికి తెలుసు. అయితే వారి ప్రయత్నం తెనుగుభాషను చంపేసి దాని స్థానంలో హిందీని ప్రవేశపెట్టడమే కనక వారు పదహారేళ్ల హద్దు కూడా అంగీకరించరు. వారి తాబేదారులూ, వారి బోధలు విని అదే ప్రసాదమని మురిసిపోయేవారూ అసలే అంగీకరించరు. ఇలాంటి స్థితిలో వేంకటకృష్ణయ్యగారి ప్రస్తావం ఓడిపోవడం ఆశ్చర్యకరం కాదు.

ఇది గమనించారా? ఈజరిగినది "నెల్లూరుమండలహిందీ మహాజన సభ" ట.

ఈసభలో పాల్గొన్నవారంతా, సొంతానికి వారంగీకరించరేమోగాని, జన్మతః శుద్ధాంధ్రులు. కాని హిందీమహాజను లని వ్యవహరించుకోడానికి ముచ్చటపడుతున్నారు. 'తెనుగువారు' అనిపించుకోడానికే యిష్టపడనివారు పదహారేళ్లదాకా తెనుగుబాలురకు హిందీ నేర్పకూడదంటే విని సహించగలరా?

సుబ్రహ్మణ్యం శెట్టిగారు

మా మిత్రులు, రావుసాహేబు, పింజల సుబ్రహ్మణ్యం శెట్టిగారు అకాలమరణము వార్త పడ్డందుకు మేము చాలా విచారిస్తున్నాము.

శెట్టిగారు నిలకడ కలవారు. త్యాగశీలురు. దేశసేవకులు. ఆంధ్ర వాఙ్మయపోషకులు.

శెట్టిగారు చనిపోయినందున కలిగే లోటు ఓపట్టాన తీరదు.

జనవరి ౫ వ తేదీని కలిసి మాట్లాడినప్పుడు శెట్టిగారి సిక సందేహాస్పదంగానే ఉండినది: గాని వారి కేమీ అనుమానం లేదు. "ఔషధం వంటబడుతుంది. ఆరోగ్యం కలుగుతుంది. మళ్లీ చేతనైన పని చెయ్యవచ్చు" ఇదే వారి నమ్మకం.

అప్పుడు, ఇప్పుడు ఒక్క సిస్సుపతకాన్ని నడుపుతూ ఉన్న ప్రముఖుల ఆకార్యాలు చూస్తూ వారనుభవించిన ఆవేదన హృదయభేదకంగా ఉండినది.

శెట్టిగారు అనేక విధాల దేశసేవ చేశారు.

సముద్రనీసప్రికా, వాని వార్షిక సంచికలూ వారి సేవకు అక్షయ చిహ్నాలు.

హృదయ మిచ్చిన మామిత్రునకు శాంతి కోరుతున్నాము.

పండితుడా! చలించబోకు

దేశమంతా ఒకవాగునగాయి పండితుడిమీద ఒక్క పెద్ద బాధ్యత మోపింది. ప్రపంచమంతా ఆయనమీద తన దృష్టిని లగ్నం చేసింది. ఈశ్వరుడు అయనమీద ఒక బండరాయిని విసరకొట్టాడు.

అయితే: కోర్టులలో గుతూగుయ్యేలలోనుంచి జెయిల్లో ఉరికిన త్యాగి ఆయన. ఈదుఃఖాన్ని ఆయన సమీకరించుకోగలడు. కొద్ది రోజులలోనే చేయిక కచ్చే తన విధులను ఆయన సమాహితచిత్తంతో—సహజోత్సాహంతో నిర్వహించుకోగలడు.

తనతో గూడా దేశసేవ చేసిన అర్ధాంగిని తలుచుకుంటూ దుఃఖిస్తూ కూర్చోవడం ఆమె పక్షంగా శోచనీయంలో చేసినట్టు అని ఆయనకు తెలుసు.

కాని మనసిచ్చిన భార్య చనిపోవడం—ఎటూ కాని వయస్సున ఈవిపత్తు కలగడం—దేశీయుల కడు ఖేదించరానిదిగా ఉన్నది.

కమలానెహ్రూపండితురాలికి మేము ఈశ్వరసాయుజ్యం కోరుతున్నాము.

జవహర్లాలు పండితునకు మా సానుభూతిని తెలియచేస్తున్నాము.

ఇదా కాంగ్రెస్సాంధ్రుల సత్తా?

"పదేళ్లక్రిందట, ఒకనాడు, అస్పృశ్యతానివారణము గూర్చి గాంధిగారితో ప్రసంగించుచు, హరిజనులతో కలసి భుజించుటకు నేనిష్టపడ నని చెప్పితిని. దానికి మహాత్ముడు, 'నీవంటి దక్షిణహిందూస్థాననాయకుడే యిట్లు పలికినయెడల, మన జీవితకాలములో స్వరాజ్యము వచ్చు నని యాసించుట యనుచితము' అని పలికెను. 'ఉత్తరహిందూస్థానమే దక్షిణహిందూస్థానమునకు గూడ స్వరాజ్యము సంపాదించును లెండు' అని నేను ప్రత్యుత్తర మిచ్చితిని"

కొండ వెంకటప్పయ్యగారు

ఇదీ మచ్చు.

పర్యవసానం ఏమిటని కాదు ప్రశ్న.

"కాంగ్రెస్సు ప్రాప్యం స్వరాజ్యం" అని దాదాభాయి.

"స్వరాజ్యం నాజన్మహక్కు" అని తిలకు.

"నాకు స్వరాజ్యం రానే వచ్చిం" దని గాంధి.

"ఉత్తరహిందూస్థానమే దక్షిణహిందూస్థానమునకు గూడ స్వరాజ్యము సంపాదించును లెండు" అని మన వెంకటప్పయ్యగారు.

ఇటువంటి చిత్తవృత్తి కలవారిని, అరవలూ, కన్నడులూ, మళయాళీలూ దక్షిణహిందూదేశనాయకులుగా అంగీకరిస్తారో—అంగీకరించారో లేదో తెలియదు. కాని తెనుగువారు దీనిని ఆక్షేపించలేదు. తెనుగుపత్రికల కొన్ని, ఈసందర్భంలో వెంకటప్పయ్యగారిని పొగడినవి.

కాకేమీ! కాంగ్రెస్సులో చేరిన ఆంధ్రులకు స్వతంత్రభావాలు లేవు. ఉత్తరహిందూదేశంనుంచి వారికి ఆశీర్వాదాలు రావాలి.

ఇలా రాస్తూ వచ్చినందుకు, ప్రబుద్ధాంధ్రయెడల, పోషిస్తూనే, కొంచెం అసంతృప్తి ప్రకటిస్తూ వచ్చిన మా మిత్రులు, గుంటూరు జిల్లా కాంగ్రెస్సాంధ్రప్రముఖులలో ఒకరు ఇక నేనా సత్యం గ్రహిస్తా రని నమ్ముతున్నాము.

మూడు అధ్యక్షపీఠాలనుంచి ఆంధ్రరాష్ట్రవాంఛ

కాకినాడ ఆంధ్రమహాసభ అధ్యక్షపీఠమునుంచీ, కాకినాడ ఆంధ్రమహిళాసభ అధ్యక్షపీఠమునుంచీ, బెజవాడ పశ్చిమకృష్ణాజిల్లా రాజకీయమహాసభ అధ్యక్షపీఠమునుంచీ మనకు ఆంధ్రరాష్ట్రం చాలా అవసరం అనే మాట వినపడింది.

ఆహ్వానసంఘాధ్యక్షతో, మహాసభాధ్యక్షతో చిక్కనప్పు డల్లా రామదాసుపంతులుగారు ఈవిషయం స్మరిస్తున్నారు. అన్ని విధాలా ఆంధ్రదేశం పిడిచిపెట్టిన తరవాత నేనా కామేశ్వరమ్మగారు ఈ విషయం చాలా ఉత్సాహంతో మాట్లాడగలిగారు. శాసనధిక్కార చరిత్రగూడా పూర్తిగా మరిపువచ్చిన తరవాత నేనా రుక్మిణమ్మగారు ఈవిషయం ప్రస్తావించారు.

స్వాప్నికవిహారం ముగిసిన తరవాత వీరు ముగ్గురికీ ఆంధ్రరాష్ట్రం ఆగత్య మనే విషయం స్ఫురించడంలో ఆశ్చర్యం లేదు.

అయితే: ఇక ముందేనా ఈముగ్గురూ ఈవిషయంలో తీవ్రప్రయత్నాలు ప్రారంభిస్తారా?

రామదాసుపంతులుగారిమీదకంటే కామేశ్వరమ్మగారిమీదా, రుక్మిణమ్మగారిమీదా యిప్పుడు భారం యెక్కువగా ఉన్నది. ఏమంటే? వీరిద్దరూ పని చేస్తూ మాటలు చెప్పినవారు. సహజశౌకు

మార్యం కూడా పాటించకుండా జెయిళ్లకు వెళ్లివచ్చినవారు. ఆవేదనే కాక, ఆవేశం కూడా కలవారు. వేదికయెక్కి మాట్లాడితే స్త్రీలనూ పురుషులనూ కూడా కార్యరంగంలోకి దూకించగల వక్తలు. కొన్ని సందర్భాలలో పెత్తనం వహించి ఉద్యమం నడిపినవారు.

నిజంగా, కామేశ్వరమ్మగారికీ, రుక్మిణమ్మగారికీ ఆంధ్రోద్యమం వెంటనే చేపట్టతగినది. ఇందులో అసాధ్యాలు లేవు. అభూతకల్పన లక్కరలేదు. అపాయాలు రావు. జాతిని ఒక దారికి తేగలిగితే ఆంధ్రరాష్ట్రం నిర్మించడానికి సర్కారుకు కూడా అభ్యంతరాలు లేవు.

అఖిలభారతీయోద్యమంలో వీరి పదవి చాలా చిన్నదిగా ఉంటుంది; కాని ఆంధ్రోద్యమంలో మహోన్నతపదవి స్వాధీనపడుతుంది. పరిగెత్తుతూ పాలు తాగడంకంటే నుంచుని నీరు తాగడం మంచిది. ఆంధ్రజాతికి పునర్వికాసం కలిగించే సాధనాలు చేకూర్చడం తక్కువలోది కాదు. ఆంధ్రోద్యమాన్ని బాగా నడపగలిగితే అఖిలభారతీయసంస్థలో కోరిక లభించే పదవి మరొక పని చేస్తే రాదు. ఇంతవరకూ, పునాది—ఆంధ్రత్వం పూర్తిగా [illegible]

వల్లనే మన ప్రముఖులకు ఇరుగుపొరుగువారిలో గణ్యత లేకుండా ఉన్నది. సొంత యిల్లు చక్కబెట్టుకోలేనివారేమి చెయ్యగలరూ? రామదాసుపంతులుగారు కూడా ఈసంగతులు గమనించి ఆంధ్రోద్యమశంఖం పూరించగోరుతున్నాము.

విరాళాలు

ఈనెలలో ప్రబుద్ధాంధ్రను సత్కరించినవారు

౧ తెలికిచర్ల వెంకటరత్నంగారు ఎం. ఏ.
ఆంధ్రక్రిష్టియన్ కాలేజీ, గుంటూరు [illegible]

౨ వైద్యవిద్వాన్, కూచిభొట్ల వెంకటేశ్వర్లుగారు
శ్రీవెంకటేశ్వరాయుర్వేదనిలయం బ్రాంచి చికిత్సకులు.
ఏలూరు ౫—౦—౦

విశేషచందాలు

౩ మల్లెల శ్రీరామమూర్తిగారు [illegible], బెజవాడ [illegible]

౪ వై. నారాయణరావుగారు
ఎం. ఏ. ఎల్. ఎల్. బి. అడ్వొకేటు, బెజవాడ [illegible]

సరస్వతీటాకీస్‌వారి ద్రౌపదీవస్త్రాపహరణం

లక్షా నాల్గువేల రూపాయల పైచిల్లర ఖర్చుతో, అనేక [illegible]యుక్తుల ఆరుమాసాల అనవరతపరిశ్రమకు ఫలితంగా యీ చిత్రం తెరయెక్కింది.

ఈఫిలిము నేగాక, స్వర్గకళామందిరాన్ని కూడా నేను ఇదే మొదటిసారి చూడడం.

కోల్హాపురం మహారాజావారి సొంత స్టూడియోలో తయారు కావడం యీఫిలిముకు విశిష్టత చేకూర్చింది.

ఆంధ్రనాటకరంగంలో ధ్రువతారలలాగ ప్రకాశిస్తూ ఉన్న నటీనటులలో అనేకుల సమ్మేళనం కూడా దీనివిలువను హెచ్చించింది.

ఫిలిము నిర్దుష్టంగా వుండాలని కంపెనీ చూపిన శ్రద్ధాసక్తులు ప్రతీ అడుగునా కనబడుతున్నాయి.

కంపెనీవారు, డబ్బుకు వెనుదియ్యలేదు. నటులను ఏవిషయంలో అశ్రద్ధ చెయ్యలేదు. కాలహరణానికి జంకలేదు. శ్రమకు భయపడలేదు. సహజమైన ఉత్సాహంతోటీ, హఠాత్తుగా ఎదురుకున్న పోటీవల్ల కలిగిన ఆవేశంతోటీ వారు, గుణం కోసమే పాటుపడ్డారు.

అయితే: ఇవాళ తెనుగుఫిలిములను గురించి రాయడం అంటే తప్పు లెంచడంతోటే సరిపోతోంది.

సుమారుగా ఇరవైఫిలిములకు పైగా వచ్చినా, తెనుగుఫిలిములను డైరక్టు చేసేవారిలో ఆర్థికంగా తప్ప కళావిషయంలో అభివృద్ధీ, లాఘవమూ, చాతుర్యమూ ఎంతమాత్రమూ కనపడకుండా ఉన్నప్పుడు, విలేఖకులకు, నింద కలిగించే యీఅవస్థ తప్పకపోవడంలో ఆశ్చర్యకరమైనదేమీ లేదు.

ఫిలిము డైరెక్టు చేయడానికి విలక్షణమైన ప్రతిభ కావాలంటే— అసాధారణ జ్ఞానంగా తెలిసి అనుభవం కూడా ఉండాలంటే నిజమే: కాని నాట్యకళా, సంగీతకళా, కవితాకళా, చిత్రకళా వీటికి సంబంధించిన పాండిత్యం—అసలు నికరమైన సాహిత్యం లేకపోతే అభిలషణీయ ప్రతిభా, అనుభవమూ గిట్టుకున్నా కొరగావు.

ప్రస్తుతం, యీఫిలిమును డైరక్టు చేసినవారిలోనూ, పర్యవేక్షణం చేసినవారిలోనూ ఈవైశిష్ట్యం యెంతమాత్రం ఉన్నదో—ఇదే యిప్పుడు మనం చూడతగ్గది.

ఉద్యానవనంలో సత్యాకృష్ణుల విలాసాలతో ఫిలిము ప్రారంభమయినది. ఆసందర్భంలో చూపిన పిట్టలజంటా, తెల్లతామరపువ్వుల జతా చాలా చక్కగా ఉన్నవి. అవి సత్యాకృష్ణుల దాంపత్యమునకు మనోహరార్థసూచనలై ప్రేక్షకుల హృదయాలను పరిష్కృతాలుగా చేశాయి. సత్య వేషభాషలున్నూ బాగున్నాయి; కాని అక్కడ విదూషకుణ్ణి ప్రవేశపెట్టడం చాలా హాస్యాస్పదంగా ఉన్నది. అర్జునుడి రాక తెలియపరచడం తప్ప, అక్కడ, అతను చూపిన ప్రయోజకత్వం యేమీ లేదు. అక్కడ ఉండిన జంగమవల్లులవంటి పరిచారికలలో ఎవరిచేతనేనా యిది యింతకంటే చక్కగానూ, సరసంగానూ—విశేషించి జనరంజకంగానూ నిర్వహింపచేయవచ్చును. అయితే: డైరక్టరుకు అక్కడ మాటహాస్యమే కావలసివచ్చినది.

ఇంతే కాదు. ఈవిదూషకుని చర్యలు చూపినచోట నల్లా కటువుగానే ఉన్నవి. అసలీఫిలిములో విదూషకుడితో పని లేనే లేదు.

అలాంటి స్థితిలో యిక విదూషకుడి వికృత—అశాస్త్రీయ వేషాన్ని గురించి విచారణ యెందుకూ?

కృష్ణార్జునుల స్నేహం మనలో ఆదర్శభూత మయినది; కాని అర్జునునిలో చనవు కనపడలేదు. కృష్ణునిలో ఆదరం కనపడలేదు. ఎవరో దూరబంధువు రావడం—ఇవతలివారు విధిలేక వారి ఆహ్వానం అంగీకరించడం—ఇలాగ ఉన్నది అఘట్టం. పైగా ఆసమయంలో సత్య కృష్ణుని పెనవేసుకోడంలో ఔచిత్యం యేమీ లేదు. అంతకు పూర్వం సత్య అర్జునుణ్ణి ఎరుగునా? ఫిలిము చూసిన ప్రతివారికీ ఇలాంటి సందేహం కలక్కమానదు.

సత్యాకృష్ణులు ఇంద్రప్రస్థానికి వచ్చినప్పుడు ద్రౌపది వారికి స్వయంగా హారతి యివ్వడం చాలా చక్కగా ఉన్నది. ఈవస్త్రాపహరణగాధలో ద్రౌపదీ, కృష్ణుడూ—ఈయిద్దరే ప్రధానపాత్రలు. ఈకారణంవల్ల కూడా ద్రౌపది స్వయంగా హారతి యివ్వడంలో మంచి రసపుష్టి ఉన్నది; కాని ఆసమయంలో అక్కడ పాండవుల దర్శనం కాలేదు. అందుచేత అక్కడ చివరకి రసభంగ మయినది.

చిత్రశాలలో సత్యాద్రౌపదుల సంభాషణ చాలా చక్కగా ఉన్నది. కుల స్త్రీలకు ఇది అపూర్వమైన ఔజ్జ్వల్యం కలిగించే సన్నివేశం. తిలకం కన్నాం. అక్కడ చూపించిన నేర్పు చాలా ప్రశంసాపాత్రంగా ఉన్నది: కాని చెరకుముక్క నమిలిస్తూ కృష్ణుణ్ణి ప్రవేశపెట్టడం—ఛీ! డైరక్టరు చేసిన తప్పులలో దీనికి మించినది మరి లేదు. చెరకు ద్దకోసుకుపోవడంవల్ల కృష్ణుని వేలు తెగి రక్తం కారుతుంది. ద్రౌపది వెంటనే అమూల్యమైన తన చీర చెరగు చింపి కృష్ణుని వేలికి చుట్టబెడుతుంది. దుశ్శాసనుడు ద్రౌపది చీరలు ఒలిచినప్పుడు కృష్ణుడామెను అక్షయవస్త్రాలిచ్చి రక్షించడానికిది మంచి పునాది. అతిలోక రమణీయమైన యిలాంటి కల్పన చేసిన డైరక్టరు కృష్ణుణ్ణి చెరకుముక్క నమిలిస్తూ ప్రవేశపెట్టడం నిజంగా వైరివాడి చేత రాతిని స్ఫురింపచేస్తోంది.

ఇది యిలా ఉండగా: ఇక్కడ కూడా సత్యకు ద్రౌపదివల్ల గర్వభంగం కావడం సగసంగానే ఉన్నది; కాని ద్రౌపది చీరచెంగు చింపుకోడం తెరమీద కనపరచకపోవడం చాలాపొరపాటు. లక్షాపాతిక వేలు అపోశనం పట్టిన ఫిలిమిది. కాకపోయినా, తెరమీద కనపడేటట్టు చీరచింపడానికి తగిన ఏర్పాట్లు చెయ్యడం యేమీ కష్టమైన పని కాదు. చింపడానికి ద్రౌపది తన చీరచెంగు పట్టుకోడం దాకా నేనా చూపించి ఉంటే ఇలాగ రసాభాసం కాకపోవును. చీరచెంగు చింపడంలో కలిగే ధ్వని చాలా సహజంగానే వినపడింది. కాని చింపడంలో ఇక్కడ చాతుర్యం ధ్వంస మయిపోయింది.

ఇది యిలా ఉండగా: సత్య పరుగుపరుగున పోయి ఒక గుడ్డ తెచ్చాటప్పటికి ద్రౌపది పీలికలో సగం కృష్ణుని వేలికి చుట్టడం అయిపోయింది. కృష్ణుని పాటగూడా అప్పటికప్పుడే మెలికలు తిరిగిపోతోంది. కాని సత్యవచ్చి తెల్లపోయింది. ఎందుకు? తనకంటే ముందు ద్రౌపది గుడ్డపేలిక తెచ్చి కృష్ణుని వేలికి చుడుతూనే ఉన్నందుకా? అక్కడ తిలకం నిర్విణ్ణతను చక్కగానే చూపించినది; గాని పేలికను బట్టి అది చీర దని ఊహించి, చీరచెంగు చూసి నిజం గ్రహించి— ఇంత తంతు జరిగే దాకా సత్యకు నిర్విణ్ణత కలగడాని కవకాశం లేదు. ఇది యిలా కాక: సత్య, మాళవిని పిలుస్తూ ముందుకి అడుగు వేశాటప్పటికే ద్రౌపది తన చీరచెంగు చింపితే, ఆశబ్దంతో సత్య వెనక్కి తిరిగచూసి, జరుగుతూ ఉన్నది అర్థం చేసుకుని, తెల్లపోయి. సిగ్గుపడి—ఎంత కల్పన కవకాశం ఉండే సన్నివేశం యిదీ! ఇలా చేస్తే అందరు పరిచారక లక్కడ పోగుపడడాని కవకాశం లేకపోవచ్చు; నిజమే. అయితే: వారు రాకపోతే అక్కడ చెడిపోయేది ఏమీ లేదుగా?

ఇక్కడ రసభంగం కలిగించిన సందర్భం మరోటి ఉన్నది. ద్రౌపది తన వేలికి గుడ్డపీలిక చుట్టబెడుతూ ఉంటే కృష్ణుడామెను మెచ్చుకుంటూ ఒక పాట పాడతాడు. కాని అక్కడ వచనంతోటే యెక్కువ రక్తి కల్పించవచ్చు. ఇదీ కాక: కృష్ణుడిపాట పూర్తి అయ్యేదాకా సత్య ఏమి చెయ్యాలీ! డైరక్టరు ఇదేమీ యోచించలేదు. ప్రథమంలో సత్య, నిర్విణ్ణతను బాగానే కనపరిచింది; కాని అది యెంతసేపు నిలుస్తుందీ? అయితే: నిలవకపోతే యెలాగ? ఈవిధంగా కూడా యిక్కడ రసభంగం కలిగింది.

ఇక్కడ సత్యను సంభావించిన చిక్కులాంటిదే అంతకు పూర్వం ద్రౌపదికి కూడా తటస్థించింది. చిత్రాలు చూసివచ్చి ద్రౌపదీ సత్యా కూచున్నారు. నేపథ్యంతోబాటు వెండుమూడు చెరకుముక్కలు కూడా పుచ్చుకుని కృష్ణుడు చెక్కుతూ తాగుతూ లోపలకు వస్తున్నాడు. ఇది సత్య చూపలేదు. ద్రౌపది చూసిందని చెప్పడానికి వీలులేదు. ఏమంటే? ద్రౌపది వాలుమాపులు, ఆమె కృష్ణుని రాకను గ్రహించినట్టూ, సత్య యిదేమీ యెరక్కుండా పాట పాడుతూ కూచోడంవల్ల ఆమె కొంటెచూపులు మొదలుపెట్టినట్టూ స్ఫురింపచేస్తున్నాయి. ఇది యేమయినా సత్యపాట యెంతకూ పూర్తికాకపోవడం వల్ల చేసేదేమీ లేక ద్రౌపది అనేక అవస్థల పాలయింది. కృష్ణుడు అడుగు కదపడాని కసలే వీలులేకపోయింది. కాని డైరక్టరు కీవిషయం తోచలేదు.

ఈఘట్టాన్ని గురించి ఇంకొక్కమాట. కృష్ణుడి వేలు తెగాటప్పటికి అతని పంతాలు కొంత వేట సాగించనే సాగించాయి. రసనరసగ్రహణం కూడా బాగానే చేసింది. అయితే: కృష్ణుడు చెరకు పిప్పి యేమి చేసినట్టు! అక్కడ అందు కుపయోగించే యేర్పాటు లేమీ ఉన్నట్టు లేదు. కృష్ణుడు పిప్పి మింగేడని కాని, ఉమిశాడని కాని చెప్పడానికి కూడా వీలులేదు. మరేమి జరిగినది? కాని సత్యకు కోపం వచ్చింది. అది సిగ్గువల్ల కలిగింది. యుక్తిప్రత్యుక్తులతో తన్ను పరాభవించిన పాండవపట్టమహిషి యెదట తన భర్త చెరకుముక్కలు పళ్లతో పీకుకొని తినడం—ఇది ఆమెకు నామోషీ అనిపించింది. నిజమే. అది బాగానే ఉన్నది. ఈసిగ్గుతో, దీనివల్ల కలిగిన కోపంతో ఆమె "మీ రిలాగి చెరకుముక్కలు తినడం చూస్తే యెవ రేనా నవ్విపోతా" రన్నది. దీనికి కృష్ణు డేమి

చెప్పావని కాదు మన ప్రశ్న. సత్యా, అప్పుడు డైరక్టరును కూడా ఇలా అడిగితే యెంత ఉచితంగా ఉండేది?

చిత్రశాలను గురించి ఒక్క మాట. అది చిత్రశాల అనుకోడానికి తగిన గుర్తులున్నాయి. కాని చాలవు. సత్యా ద్రౌపదీ అర్జునుడు మత్స్యయంత్రం కొడుతూ ఉండిన చిత్రం దగ్గిరికి వెడతారు. అర్జునుడు కిందికి చూస్తూ ధనుస్సు ఎక్కుపెట్టాడు. అతను బాణం యింకా విడిచిపెట్టలేదు. కాని పూలమాల వెయ్యబోతూ ద్రౌపది దగ్గిరగా నుంచుని ఉన్నది. తరవాత నరకాసురవధ చిత్రం నరకుడు వికృతరూపంలో ఉన్నాడు. సత్య రథంమీద నుంచుని ఉన్నది. కృష్ణుడు సరిగా కనపడలేదు కనపడినంతవరకేనా స్ఫుటంగా లేదు. తరవాత వారిద్దరూ కృష్ణతులాభారచిత్రం దగ్గిరికి వెళ్ళారు. కృష్ణుడు కాటాలో కూచుని వుండడం మాత్రమే కనిపిస్తుంది. అంతే. మరి కనపడలేదు. ద్రౌపది తులసిదళం మాట తెచ్చేదాకా అది ఘంటానా అని నిశ్చయం కలగలేదు. ఈలోపాలు చిత్రకారునివా? ఫొటోగ్రాఫరువా? అందరినీ శాసించే డైరక్టరువా?

—మనవి చేస్తా

ఒక ద్రష్ట

హిందీవల్ల తెనుక్కి జరుగుతూ వున్న అపకారం

"......(నెల్లూరుమండల ద్వితీయ హిందీమహాజనసభ) ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీయుత (బెజవాడ) గోపాలరెడ్డిగారు తమ ఉపన్యాసమందు...... బెంగాల్ రాష్ట్రములో రవీంద్రనాథఠాగూరు బెంగాలీభాషను వృద్ధికి తెచ్చియుండెననియు అదే మోస్తరుగా భారతదేశములో హిందీభాషను అంత ఖ్యాతిలోనికి రాగలదనియు హిందీభాషవలన హిందూమహమ్మదీయకలహములు కూడా తగ్గుననియు అనేక వుదాహరణములతో ఉపన్యసించిరి"

(౨౬—౨—౩౬) ఆంధ్రపత్రిక

అప్రస్తుతమైన దానికి ప్రాముఖ్యం కలిగించాలంటే యిలా వాదించక తప్పదు.

రెడ్డిగారికి, ఈసందర్భంలో, టాగూరుగారి ఉదాహరణ ఏమీ ఉపకరించదు. ఏమంటే? బెంగాలీ, వారి మాతృభాష. వారు మాతృభాషయెడల అంతరంగికభక్తులు. విశ్వాసి అయిన సేవకులు. హిందీకి వారేమీ దోహదం యివ్వలేదు. హిందీని గురించి వారెప్పుడూ ఇలాంటి ప్రసంగాలు చెయ్యలేదు. మరి గోపాలరెడ్డిగారు?

మరిన్నీ, బంగాళాదేశంలో, టాగూరుగారు బెంగాలీభాషను వృద్ధికి తెచ్చి ఉంటే అదే మోస్తరుగా హిందీభాష ఎలాగ ఖ్యాతి పొందుతుంది?

అన్నిటికంటే వింత, "హిందీభాషవలన హిందూమహమ్మదీయకలహములు కూడా తగ్గు"నంటున్నారు రెడ్డిగారు. హిందువులకూ మహమ్మదీయులకూ కలహాలులేని యీ దక్షిణదేశంలో ఏమి చెప్పినా చెల్లిపోతుంది కాబోలు! దీనివల్ల హిందూమహమ్మదీయ మైత్రి విషయంలో యీవర్గంవారికి గల ఆశయాలు బోధపడుతున్నవి. అయితే: కాన్పూరు, లక్నో మొదలయిన హిందీనగరాలలో హిందువులకూ (హిందూస్థానీలకూ) మహమ్మదీయులకూ కలహాలు జరగడం లేదూ? గణేశశంకర విద్యార్థిగారు చచ్చిపోడానికి కారణం యేమిటి? శ్రద్ధానందస్వాములవారికి హిందీ తెలదూ?

అవును మరి. ప్రస్తుతం నిరుపయోగమయిన హిందీని అమాయిక ప్రజలమీద వేసి రుద్దాలంటే వీలయిన పద్ధతులన్నీ అవలంబించాలి.

కాని ఆంధ్రయువకులలో కొందరేనా ఇది గ్రహించలేకపోతారా?

సంపాదకుడు

సరస్వతీగ్రంథమండలి

కంభంవారి సత్రమువీధి *** రాజమహేంద్రవరము

నవలలు నవరసభరితములగు నవలలు—మనోహరములగు బొమ్మలతో—ముద్దులొలుకు క్యాలికో యైండుతో [illegible] ప్రతిమాసము [illegible] చక్కని నవల. నడుమ నడుమ చిన్న చిన్న [illegible] గ్రంథములు వెలువడుచుండును. చందాదారులకు ప్రవేశరుసుము [illegible] చందాదారులు ఒకేసారి రు 7 8-0 ను ముందుగా పంపినచో వరుసగా ఆయా పుస్తకములు అన్‌రిజిష్టర్డు పార్శిలుగా పంపుదుము.

ఇంతవరకు వెలువడిన గ్రంథములు

11 ప్రేమసుందరి	1 8 0	25 కుంకుమభరణి	1 8 0	39 ఉగ్రవాహిని	1 8 0
12 రాజశిఖామణి	1 8 0	26 జాగిలము	1 8 0	40 ఛిన్నమస్తము (1వ భాగము)	1 8 0
13 లక్ష్మీప్రసాదము	1 8 0	27 మొగలాయీదర్బారు 2 భా॥	1 8 0	41 ఛిన్నమస్తము (2వ భాగము)	1 8 0
14 రాత్రిరహస్యము	1 8 0	28 సౌగంధ్య	1 8 0	42 కంకణరహస్యము	1 8 0
15 ఫాస్టు (1వ భాగము)	1 8 0	29 అనంతరాయి	1 8 0	43 సంజీవి (1వ భాగము)	1 8 0
16 ఫాస్టు (2వ భాగము)	1 8 0	30 రహస్యాన్వేషణము	1 8 0	44 సంజీవి (2వ భాగము)	1 8 0
17 మనుష్యమా	1 8 0	31 మొగలాయీదర్బారు 3 భా॥	1 8 0	45 శ్రీరాణి	1 8 0
18 చిన్నకోడలు	1 8 0	32 గంగ	1 8 0	46 రహస్యప్రేమ	1 8 0
19 రహస్యభేదనము	1 8 0	33 మొగలాయీదర్బారు 4 భా॥	1 8 0	47 కౌశిఖండనము	1 8 0
20 సింహావలోకనము	1 8 0	34 శోభనాంగి	1 8 0	48 సేనాశ్రమము (1వ భాగము)	1 8 0
21 మణిహారము	1 8 0	35 ఆటిన్ మణోలా	1 8 0	49 సేనాశ్రమము (2వ భాగము)	1 8 0
22 మొగలాయీదర్బారు 1 భా॥	1 8 0	36 అపరచిత	1 8 0	50 దాసీకన్య	1 8 0
23 ఘటనాచక్రము	1 8 0	37 అంతఃపురము (1వ భాగము)	1 8 0		
24 రాజసుందరి	1 8 0	38 అంతఃపురము (2వ భాగము)	1 8 0		

అనుబంధములు

1 మృగతృష్ణాతరంగిణి	0 12 0	9 యమునాబాయి	1 0 0	17 లలిత	1 0 0
2 అభాగిని	0 12 0	10 శ్యామల	1 0 0	18 పెండ్లిపందెము	1 0 0
3 ఛద్మవేషి	0 12 0	11 కొంటెకథలు (చిన్నకథలు)	1 0 0	19 కథావళి	1 0 0
4 విదురుని యుపదేశములు	1 0 0	12 కాలసర్ప	1 0 0	20 నాలుగుకథలు	1 0 0
5 కాంచనమాల	1 0 0	13 భారతకథాసారం	1 0 0	21 స్త్రీప్రబోధిక	1 0 0
6 సీమంతిని	1 0 0	14 కథాకల్పవల్లి (చిన్నకథలు)	1 0 0	22 ఆదర్శము (1వ భాగము)	0 12 0
7 సుశీల	1 0 0	15 అనన్యశీయ	1 0 0	23 ఉదంకుడు	0 12 0
8 శశిరేఖ	1 0 0	16 మానవి	1 0 0	24 భేతాళకథలు	0 12 0

నాటకములు

1 మార్కండేయ	0 12 0	5 షాజహాను	1 0 0	9 దంపతులు	1 0 0
2 అహల్యాశాపవిమోచనము	0 12 0	6 నూర్జహాను	1 0 0	10 విజయవిజయం	1 0 0
3 మీనాక్షుపతనము	1 0 0	7 దుర్గాదాసు	1 0 0	11 భక్తతుచేల	1 0 0
4 వరమాల	1 0 0	8 చంద్రగుప్త	1 0 0		

☞ ఈ గ్రంథములు రాజమండ్రీలో కలాభివర్ధనీ పరిషత్తులోను దొరకును.

కుంకుమపూవు :— కాశ్మీరజ - కుంకుమ — Corcus–Salivus. Eng. Saffron.

స్వరూపము

ఇది కాశ్మీర దేశమునందును, హిరా దేశమునందును పుట్టు సుగంధద్రవ్యము. దీని కేసరము లెఱ్ఱగను, కొంచెము తెల్లగను యుండును. రంగు వేయబడిన కృత్రిమ కుంకుమపువ్వు బజారులో గలదు. కుంకుమపువ్వు చేతిలో నలిపిన రంగంటుకొనక యుండినచో నది, అసలైనదని తెలియవలెను. నీటిలో వేసిన నీరు ఎఱ్ఱబడక యుండినది శ్రేష్ఠమైనది. అసలైన కుంకుమపూవు కొంచెము చమురుగలిగి యుండును.

గుణములు

ఇది కారము, చేదు, రుచులు గలది. వేడిచేయు స్వభావము గలది. విపాకమున కారపు రుచిగ మారును. లఘుగుణము. వాతకఫములు హరించును. దగ్గులు కట్టును. విషదోషములు శమించును. కంఠరోగములు, తలనొప్పులు పోవును. వీర్యవృద్ధియు ధాతుపుష్టియును గలిగించును. ముక్కు, చెవి, కన్ను, నోరు, శిరస్సు మొదలగు నూర్ధ్వజత్రుగత రోగములను శమింపజేయును.

ప్రయోగము

అశ్మరీ-కృఛ్రములకు :— కుంకుమపూవు ద్రాక్షరసముతో కలిపి త్రాగిన సర్వ కృచ్ఛ్రములు, అశ్మరులు శమించును. (చి. 26 అ. చరకము.)

మూత్రరోధజ-ఉదావర్తమునకు:—కుంకుమపూవు కషాయమును లోనికి త్రాగిన ఉదావర్తము తగ్గును.

మూత్రాఘాతమునకు :—కుంకుమపూవు మెత్తగా నూరి నీటిలో కలిపి దానిలో తేనెవేసి రాత్రి నిలవయుంచి ప్రాతఃకాలమున త్రాగిన మూత్రకృఛ్రములు తప్పక శమించును. (59 అ. సుశ్రుతము)

శిరోరోగములకు :—కుంకుమపూవును పంచదారయును గలిపి ఆవునేతితో వేచి నస్యము చేయించి యుపయోగించిన కనుబొమలమధ్యను, కణతలయందును, నేత్రములయందును, చెవులయందును, సూర్యావర్తకమును శూలయు నశించును. (చక్రదత్త)

బొల్లికి :—రేలవేరు నీటిలో నఱగదీసి ఆగంధములో కుంకుమపూవు కలిపి బొల్లికి రాసిన బొల్లులు తగ్గును. ముఖముపై మొటిమలుకూడ తగ్గును.

ప్రసవస్త్రీ మైలరక్తశోధనకు :— రెండు చిన్నముల కుంకుమపూవును 6 మిరియములును కలిపి నీళ్ళతో నూరి ప్రసవస్త్రీ కిచ్చిన గర్భశోధన మొనరించి మైలరక్తమును వెడలించును. జ్వరమును కూడ రాకుండ కాపాడును.

నేత్రరోగములకు :— ఇంచుబగిలిన గంధములో కుంకుమపూవు కలిపి కంటిచుట్టును పట్టువేసిన కంటివ్యాధులు తగ్గును. మరియు నిమ్మపండ్ల రసములో కరక్కాయ అరగదీసి దానిలో కుంకుమపూవు కలిపి కంటిచుట్టు పట్టువేసిన నేత్రరోగములు తగ్గును.

అమృతాంజనము

అన్ని నొప్పులను

బాధలను కుదుర్చునని

తమకు తెలియును

అయిన తెలియవలశిన దేది !



నేడు దేశమంతటను కుక్కగొడుగుల వలె తలలెత్తిన నకలు మందుల చూచి మోసపోకుండుటయే !

బజారులలో కొనుటకు పూర్వము మా ట్రేడు మార్కు గుర్తులన్నిటిని జాగ్రత్తగా పరిశీలించుడు.

గంధర్వకళ

రక్తపుష్టి, వీర్యవృద్ధి, నరములకు బిగి కలిగించు తియ్యని లేహ్యము

అనేకులకు మరల మగతనము కలిగించి మెప్పుపొందినది

గంధర్వకళ—యౌవనము సంఘటించును. శుక్లనష్టము కట్టును. పుంస్త్వము పెంపుచేయును. కామోద్రేకము కలిగించును. సంభోగశక్తి హెచ్చుచేయును. మనోల్లాసము కూర్చును. ఆనందము కలిగించును. ప్రమేహములను జయించును.

కీళ్ళనొప్పులు, దురదలు, తిమ్మెరలు, పోనాడుటలో గంధర్వకళ ప్రత్యేకశక్తికలది. సవామేహములమీద ఇది చేయుపని అసాధారణమైనది. దీనిని ఎప్పుడును సేవించుచుండినచో ముసలితనము కనబడదు. ఏవ్యాధులును చేరవు. ఇది బాలెంతరాండ్రకును చాల మేలుచేయును. వారి శరీరములకు పూర్వపుబిగి కలిగించును. పౌను రు 3—౦—౦

మలయచందనము

సెగరోగమునకు పేరుపొందిన ఔషధము

పోటీలలో నెగ్గినది. నకళ్ళను చూచి మోసపోకుడు

ఈ క్రూరవ్యాధివలన బాధపడువారికి మా మలయచందనము నాలుగుపందల యేండ్లనుండి గురుపరంపరగా వాడబడుచున్నది. ఇది సంస్థానములయందును రాజకుటుంబములయందును వాడుటకు కనిపెట్టబడినది. కావునసే పథ్యము లేదు. పిచికారీతో పనిలేదు. సెగరోగము తగిలినట్లు, మందు పుచ్చుకొనుచున్నట్లు యెవరికీ తెలియగూడదంటే మా మలయచందన మొక్కటే అందుకు తగినది. నకళ్లు బయలుదేరుచున్నవి. పరిశీలించకుండ ఏ యౌషధమును పుచ్చుకోవద్దు. గంధర్వఫార్మసీవారి మలయచందనమే కావలె నని కోరుడు. అనేక వైద్యులు సొంతమందులను విడిచి దీనిని వాడి విజయము, బహుమతులు పొందుచున్నారు. మూడుపూటలలో గుణమిచ్చును. ఎరుపు, తెలుపు, పచ్చసెగలకు ఇది రామబాణము. రస విష గంధకములు చేరని మూలికాయోగము. ఇక్కడకు అక్కడకు పరుగెత్తక నేడే మాకు వ్రాయుడు.

డబ్బీ ౨—౮—౦ దీని కనుపానము చందనతైలము ఔన్సు 3—౦—౦ రెండును ఖర్చులతో ౬—౦—౦

నాగరఖండము

అజీర్ణములకు శూలలకు, పరిణామశూలలకు చాలమంచిది. ఆకలిలేకపోవుట, కడుపుఉబ్బరము, నొప్పి, నోట నీళ్ళూరుట కడుపులో మంట, పొత్తికడుపులో పోటు, కండ్లమంట, ఓకిరింత, వాంతులు, పుల్లత్రేనుపులు, భస్మకము, అరుచి—వీటిని త్వరగా తగ్గించును. విడువకుండ ఒక్కపౌను సేవించినచో ఎట్టి గురుపదార్థమైనను సులభముగా జీర్ణమై, మరల ఆకలి కరకరలాడును. రక్తపుష్టి కలిగించును. పౌను రు 3—౦—౦

గంధర్వఫార్మసీ—ఇన్నిస్‌పేట, రాజమండ్రి

శాస్త్రీయౌషధములు

వాసావలేహ్యము

ఉబ్బసముతో బాధపడువారికి ఇది చాల ఉపయోగకరము. మలబంధమును విప్పుటలో దీనికి చాల పేరున్నది. ప్రేగులను శుద్ధిపరిచి, ఘనీభవించిన శ్లేష్మమును కరిగించి, ఇది, తన్మూలంగా ఉబ్బసవ్యాధిని నిర్మూలము చేయును. మరిన్ని యిది రక్తపిత్తము, ఉరఃక్షతము, దగ్గులు, క్షయ—వీటికి కూడ అమోఘమైనది. సామాన్యంగా మలబంధముతో బాధపడువారికందరికిని ఇది అత్యుపయోగకరము. పౌను 1కి 3_0_0

మహాభృంగరాజతైలము

నరసిన వెంట్రుకలను నల్ల చేయును. వెంట్రుకలను రాలనివ్వదు. చెవిపోట్లు కంటిజబ్బులు తగ్గించును. శిరోవ్యాధులను చేరనివ్వదు. వెంట్రుకలను నల్లగను, మృదువుగను, పొడవుగను, గుబురుగను పెంచును. హెయిరు డైలతో దినదినము బాధపడువారు దీనివలన శాశ్వతఫలమును పొందగలరు. నమ్మికైనది

8 ఔన్సుల సీసా 2_0_0

గంధర్వదంతచూర్ణము

ఇది బజారు బూడిదలరకము కాదు. ఆయుర్వేదయోగము. దంతవ్యాధులను, ముఖవ్యాధులను పోగొట్టును. నోటి అరుచి, దుర్వాసన, పూత, దంతములనుండి రక్తముపడుట తగ్గించును. ఘుమ ఘుమలాడు చక్కని చూర్ణము. డబ్బీ 0_4_0

ద్రాక్షారిష్టము

దగ్గు, పడిశెము, క్షయ, మున్నగు కఫవ్యాధులకు మంచిది, రక్తపిత్తము ఉరఃక్షతము, జయించును. కఫవ్యాధి పీడితులకు కోష్ఠమును శుభ్రపరుచుటలో దీనికి ప్రత్యేకశక్తి యున్నది. బలవంతులును, ఆరోగ్యవంతులును కూడ దీనిని ఎప్పుడును వాడుచుండినచో చాల మేలు చేయును. బలకారి. తియ్యనిమందు. పౌను. 1_8_0

వైక్రాంతభస్మము

కఫవ్యాధులలో చాల పనిచేయును. శ్లేష్మఉడుకు, మూత్రకృచ్ఛ్రములు తగ్గించును. వీర్యవృద్ధి, తేజస్సు కలిగించును. అనుపానభేదములతో అనేక గుణములు కలిగించును. తులము 2_0_0

మహాఖండార్ద్రకలేహ్యము

మహారాజులు సుకుమారులు వాడతగిన ఔషధము. పైత్యమువలన కలిగే సకలబాధలను ఇది సమూలముగను శీఘ్రముగను దూరము చేయును. ఇది ఆమము పచనము చేసి, రుచి పుట్టించి ఆకలి కరకరలాడించును. శరీరపుష్టి, వీర్యవృద్ధి కలిగించును. అమ్లపిత్తము, శూల, పాండువు, శ్వాసకాసలు, కామల, పీనస, గుల్మము, కంఠరోగములు వీటిని జయించును. మలబంధమును పోగొట్టుటలో దీనికి ప్రత్యేకశక్తి కలదు. పౌను 3_0_0

భృంగామలకతైలము

శిరస్సు వేడిగానుండుట, తలనొప్పి, కండ్లమంట, శిరోజములు తెల్లబడుట, రాలిపోవుట మున్నగు బాధలను అచిరకాలముగా తగ్గించును. కండ్లకు చలువ చేయును. చుండు పుట్టనీయదు. అనిద్రను తగ్గించి సుఖనిద్ర కలిగించును. వెంట్రుకలను తుమ్మెదరెక్కలవలె నల్లబరచును. మరిన్ని కర్ణశూలలు, ఉన్మాదరోగములు, అపస్మారములు తగ్గించును. 4 ఔన్సులు 0–10_0 పౌను 2-0-0.

గంధర్వకస్తూరిమాత్రలు

చంటిపిల్లల జలుబు, దగ్గు, పడిశెము, అజీర్తి, విరేచనములు, ఆకలి లేకపోవుట, అన్నహితవు లేకుండుట, పాలు త్రాగకుండుట, కడుపు ఉబ్బరము, కడుపునొప్పి, డోకులు, జ్వరము, ఆయాసము ఆతి శీఘ్రముగా తగ్గించును. బాలెంతలకున్ను మిక్కిలి మేలుచేయును. సీసా 0_8_0

ధాతురంజని

సంభోగసమయమున శీఘ్రస్ఖలనము కాకుండునట్లు చేయుట కిది తయారు చేయబడినది. దీనిని సేవించినచో పురుషుల కానందము స్త్రీలకుప్రీతియునుకలుగును. ఇది స్త్రీవశ్యము చేయు అమోఘౌషధము వీర్యస్తంభనము కోరు పురుషులు రాత్రి భోజనానంతరము సేవింపవలెను. ఒక్క గంటలో చెప్పినంత పని చేయును. 16 మాత్రలు 1-0-0

అయస్కాంతభస్మము

ఉబ్బు (నంజు) పాండువు, క్షయ, శ్వాసకాసలు, అపస్మారలు తగ్గించును. రక్తశుద్ధి చేయుటలో చాలశక్తి కలది. బలము, కాంతి, వర్చస్సు, నరములకు బిగి కలిగించును. తులము 3_0_0

రోగవివరాలు తెలుపువారికి ఔషధములు నిర్ణయించి పంపెదము.

గంధర్వఫార్మసీ—ఇన్నీస్‌పేట, రాజమండ్రి

రాజమహేంద్రవరము : శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామి నాయుడుగారి సరస్వతీ పవర్ ప్రెస్సునందు ముద్రితమై
శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే ప్రకటింపబడినది. [illegible]

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారి చిన్నకథలు

ఇవి యిప్పుడు సంపుటాలుగా ప్రకటిస్తున్నాము. మొదటి సంపుటం అచ్చులో ఉన్నది.

సైజు—డబుల్ క్రౌను ౧౬ పేజీలు
కాగితములు—దళసరివి
అక్షరాలు—పెద్దవి
బైండింగు—సగం కాలికో
పేజీలు—౧౬౦—౧౭౬
వెల—ఎనిమిది అణాలు

చందాదార్ల పద్ధతి

ఈ సంపుటాలకు చందాదార్ల పద్ధతి ఏర్పరిచాము. ముందుగా మాకు రెండు రూపాయలు అందచేసేవారు చందాదార్లు. వారికి, పోస్టుఖర్చులు మేమే పెట్టుకుని ఈ సంవత్సరం ఆఖరులోగా నాలుగు సంపుటాలు పంపుతాము. మొదటి సంపుటం మెయినెలలో పంపుతాము.

ఇతర్లకు వెల ఎనిమిది అణాలే

కాని ఇతర్లకు పోస్టుఖర్చులు—పోస్టేజ్ ౦—౨—౦ రిజిస్ట్రీషను ౦—౩—౦, మనియార్డరుఖర్చులు ౦—౨—౦, మాకు రావలసినది ౦—౮—౦ మొత్తం ౦—౧౫—౦ అంటే ఇతర్లకు, ఒక్కొక్క సంపుటానికి కాస్త తక్కువ ఒక రూపాయకు అవుతుంది. చందాదార్లకు ఎనిమిది అణాలు మాత్రమే అవుతుంది.

ఇప్పటికి తయారుగా ఉన్న, శాస్త్రిగారి చిన్నకథలు ౨౦ సంపుటాలు అవుతాయని లెక్క తేలింది. ఈ మొదటి సంవత్సరములో మాత్రమే చందా ౨—౦—౦ సంపుటాలు నాలుగు. రెండో సంవత్సరంలో చందా ౩—౦—౦ సంపుటాలు ఆరు

కావలసినవారు ఈ కింది అడ్రస్సుకు మనియార్డరు చేయవచ్చును

మానేజరు **కళాభివర్ధనీ పరిషత్తు**

ఇన్నీస్ పేట—రాజమండ్రి

సరస్వతీ పవర్ ప్రెస్ రాజమండ్రి. ౯—౪౦—౩౬.